TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 127 ISSUE NO : 127 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | మంగళవారం, అక్టోబర్ 14 2025 Tuesday,october,14,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4/- RS : 4/-

## కొత్త మద్యం పాలసీపై పిటిషన్

**- విచారణ 2వారాలకు వాయిదా**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్13:** తెలంగాణలో కొత్త మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అనిల్‌కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశాడు. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల రుసుం పెట్టారని పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేశాడు. లాటరీలో షాపు దక్కకపోతే రూ.3 లక్షలు అబ్కారీ శాఖకే వెళ్తాయని.. డబ్బును తిరిగిచ్చేలా ఆ శాఖను ఆదేశించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశాడు. లిక్కర్ పాలసీపై జారీ చేసిన జీవోను కొట్టివేయాలని కోరాడు. దీనిపై ఆబ్కారీశాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేస్తూ విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.






## శాంతి ఒప్పందంలో బందీల విడుదల

**- స్వాగతించిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 13:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళికలో భాగంగా సజీవంగా ఉన్న 20 మంది ఇజ్రాయెలీ బందీలను హమాస్ విడుదల చేయడాన్ని ప్రధాని మోదీ స్వాగతించారు. పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రెండేళ్లకు పైగా హమాస్ చెరలో ఉన్న బందీల విడుదలను స్వాగతిస్తున్నాం. బందీల స్వేచ్ఛ.. సంబంధిత కుటుంబాల ధైర్యానికి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్థిరమైన శాంతి ప్రయత్నాలకు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు దృఢ సంకల్పానికి గుర్తింపుగా నిలుస్తోంది. మిగతా2లో...

## సంక్షేమ హాస్టళ్లకు సత్వర చికిత్స

- హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి
- విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్
- టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు అందించే భోజనంపై క్వాలిటీ చెక్
- సంక్షేమ హాస్టళ్ల పనితీరుపై అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష





**హైదరాబాద్,అక్టోబర్13:** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారుల తో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల మిగతా2లో...

## కరూర్ తొక్కిసలాట ఘటన

- సిబిఐ విచారణకు సుప్రీం ఆదేశం
- జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో త్రిసభ్య కమిటీ ఏర్పాటు




## యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన

- పార్లమెంటులో ప్రసంగం..స్వాగతించిన ఎంపిలు
- ప్రధాని నెతన్యాహుకు ట్రంప్ అభినందనలు
- అమెరికా అండ ఎల్లవేళలా ఉంటుందని హామీ







## అద్భుతంగా మేడారం అభివృద్ధి

- గడువు లోగా పనులు పూర్తి చేయాల్సిందే
- మంత్రి సీతక్కతో కలసి మేడారం పనులపై సమీక్ష
- 70 కోట్ల కాంట్రాక్ట్ కోసం కక్కుర్తి పడే మనిషిని కాదు
- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్య

**ములుగు,అక్టోబర్13:** మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మిగతా2లో...

## రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

- పిల్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం
- ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలన ఆదేశం

**న్యూఢిల్లీ,అక్టోబర్ 13:** రాహుల్ చేసిన ఓట్ చోరీ వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరు తూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రాహుల్ ఆరోపణలపై విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించాలని



పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ మిగతా2లో...


## ఇచ్చిన హామీలకు రేవంత్ మంగళం

- వారికి చెక్ పెట్టాలంటే బిఆర్ఎస్ గెలవాలి
- కారు-బుల్డోజర్ ఫైట్‌లో మనదే గెలుపు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,అక్టోబర్13:** బుల్డోజర్ పాలనను అడ్డుకోవడానికి కారుకు ఓటేయాలని కెటిఆర్ ఆన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలనే ఆకాంక్ష ప్రజల్లో ఉందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్‌లో మన గెలుపు ఖాయం, మెజార్టీ తెచ్చుకోవడమే మన చేతుల్లో ఉందని తాజాగా జరిగిన సభలో ఆయన వ్యాఖ్యానించారు. ఈ నెల రోజులు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ చేసిన మోసం ప్రజలకు చెప్పాలని.. కారు, బుల్డోజర్ మధ్య యుద్ధం జరుగుతుందని, రాష్ట్రం అంతా జూబ్లీహిల్స్ వైపు చూస్తోందని ఆయన అన్నారు. అలాగే అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇస్తామని రేవంత్ రెడ్డి ఒక కాగితం ఇచ్చాడు. కానీ, కోర్టు కేసులో ఉన్న అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ రావడం మిగతా2లో...

## ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి భట్టి పరామర్శ



**న్యూఢిల్లీ,అక్టోబర్ 13:** చండీ ఘడ్‌లో ఆత్మహత్య చేసుకున్న దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం పరామర్శించారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఐపీఎస్ అధికారి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. మిగతా2లో...

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

- 21 వరకు నామినేషన్ల స్వీకరణ
- 22న నామినేషన్ల పరిశీలన
- 24న నామినేషన్ల ఉపసంహరణ గడువు







## లంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

- సివిల్ తగాదాల్లో తలదూరిస్తే కఠిన చర్యలు
- రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డిజిపి హెచ్చరిక

# అద్భుతంగా మేడారం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాంమని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సూచించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించామన్నారు. ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు. మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు మంత్రి. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాతి కట్టడాలకు కావల్సిన గ్రానైట్ పొరుగు రాష్ట్రాల నుండి తెప్పిస్తున్నట్లు చెప్పారు. శాశ్వత ప్రతిపాదకన పనులు చేస్తున్నామని అన్నారు.ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. గత జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని.. ఈసారి భక్తుల సంఖ్య డబుల్ అవుతుందని అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇక ఇటీవల తనపై వచ్చిన విమర్శలపై కూడా మంత్రి పొంగులేటి స్పందించారు. నేను ఏంటో అందరికీ తెలుసు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు. నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది. సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క-సారక్కలాగ పనిచేస్తున్నారని పొంగులేటి అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అయితే తన శాఖలో, వరంగల్ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చేస్తున్నారని, ఆయన జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి శనివారం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని మంత్రి పీఆర్ఓ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే.

# లంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

హైదరాబాద్, అక్టోబర్ 13: పోలీసులు లంచగొండులుగా మారినా, సివిల్ తగాదాల్లో తలదూర్చిన కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరిచారు. పోలీస్ స్టేషన్‌లలో సివిల్ వివాదాలకు తావు లేదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. సివిల్ వివాదాల కోసం సివిల్ కోర్టులు ఉన్నాయని వివరించారు. పోలీస్ స్టేషన్ అడ్డాగా సివిల్ పంచాయితీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. సోమవారం రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డీజీపీ శివధర్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలని డీజీపీ ప్రస్తావించారు. యూనిఫాం, అవినీతి ఒకే దగ్గర ఉండవని తేల్చి చెప్పారు. ఒక్క పోలీస్ అధికారి అయినా లంచం తీసుకుంటే డిపార్ట్‌మెంట్ మొత్తానికి చెడ్డ పేరు వస్తుందని చెప్పుకొచ్చారు. డిపార్ట్‌మెంట్‌లో లంచం తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ తన వ్యక్తిగత ప్రయారిటీ అని చెప్పుకొచ్చారు. ఫెయిర్ అండ్ ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీ సింగ్ తన ఫిలాసఫీ అని నొక్కిచెప్పారు డీజీపీ శివధర్ రెడ్డి. కేసు ల విషయంలో బేసిక్ పోలీసింగ్‌తో పాటు టెక్నాలజీని వాడాలని సూచించారు. పేద ప్రజలు ఆపదలో ఉంటే పోలీసులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆపదలో ఆదుకున్న వాళ్లని పేదలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

(మొదటి పేజీ తరువాయి)

జరిగే సీఐఐ సదస్సుకు ప్రధానిని చంద్రబాబు ఆహ్వానించారు. ప్రజాసేవలో 25 ఏళ్లు గడిచిన సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. జీఎస్టీ సంస్కరణలపై ఏపీ తరఫున ప్రధానికి కృతజ్ఞతలు చెప్పినట్లు భేటీ అనంతరం చంద్రబాబు చెప్పారు. ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే 16న సిఎం శ్రీశైలం పర్యటన ఖరారు అయ్యింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

# శాంతి ఒప్పందంలో బందీల విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమాసియా ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు ట్రంప్ చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నాం‘ అని పేర్కొంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ట్రంప్ ప్రతిపాదిత శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా ఇజ్రాయెల్, హమాస్‌లు ఇటీవల కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ క్రమంలోనే నేడు 20 మంది సజీవ బందీలను హమాస్ అప్పగించింది. 28మంది ఇజ్రాయెల్ పౌరుల మృతదేహాలను కూడా త్వరలోనే అప్పగించనుంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది.

# కరూర్ తొక్కిసలాట ఘటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ఇటీవల కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ ఘటనపై సుప్రీం కోర్టు సిబిఐ విచారణకు ఆదేశించింది. ఈ ఘటనలో కనీసం 41మంది దుర్మరణం చెందారు. తమిళనాట ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సీబీఐ దర్యాప్తునకు మద్రాసు హైకోర్టు నిరాకరించడంతో పిటిషనర్లు సుప్రీంను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. దర్యాప్తుపై పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపింది. కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో పౌరుల ప్రాథమిక హక్కులపై జస్టిస్ జె.కె.మహేశ్వరి, ఎన్.వి.అంజరియాల తో కూడిన ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంది. దీనిపై అన్ని పార్టీలు వ్యక్తంచేస్తున్న అనుమానాలు తొలగాలంటే సమగ్ర దర్యాప్తు అవసరమని.. అందువల్లే ఈ కేసును సీబీఐకి బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రతినెలా కేసు పురోగతిని కోర్టుకు సమర్పించాలని సీబీఐని ఆదేశించింది. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్ దర్యాప్తునకు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును విజయ్ ఇప్పటికే అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి అస్రాగార్గ్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటైంది. పోలీసుల దర్యాప్తు, అధికారుల పాత్రపై తాము ఇదివరకే ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ.. రాష్ట్ర పోలీసు అధికారులతోనే మద్రాస్ హైకోర్టు సిట్‌ను ఏర్పాటుచేసిందని టీవీకే తన పిటిషన్‌లో పేర్కొంది.

# యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన

టెల్అవీవ్, అక్టోబర్ 13: హమాస్‌తో యుద్ధ విరమణను స్వాగతిస్తూ, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసించారు. థాంక్యూ వెరీమచ్ బీబీ, గొప్పపని చేశావని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును పొగిడారు. రెండేళ్లుగా తమ చెరలో ఉన్న బందీలను హమాస్ విడిచిపెట్టిన తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ.. మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర ఉదయిస్తోంది. ఈ పవిత్ర భూమిలో శాంతి వీచికలు వీస్తుండగా ఆకాశం నిర్మలంగా మారింది. తుపాకులు మూగబోయాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న స్వర్ణయుగం ఇజ్రాయెల్‌లో ప్రారంభమైంది. బందీలు తిరిగివచ్చారు. ఈ మాట చెప్పడం ఎంతో బాగుంది. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి మేం సమయాన్ని వృథా చేస్తున్నామని చాలామంది అన్నారు. కానీ మేం సాధించాం అని ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచయుద్ధంలో యూదులపై నాజీలు సాగించిన నరమేధం హోలోకాస్ట్ తర్వాత యూదులపై జరిగిన అత్యంత దారుణంగా 7 దాడులను అభివర్ణించారు. అమెరికా ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని బాధిత కుటుంబాలను ఉద్దేశించి పేర్కొన్నారు. అలాగే మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రత్యేక రాయబారిగా ఉన్న స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు, సలహాదారుడు జేర్డ్ కుష్నర్‌ను ఈ సందర్భంగా కొనియాడారు. ఇజ్రాయెల్- హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో వీరు కీలకపాత్ర పోషించారు. అయితే ట్రంప్ మాట్లాడుతోన్న సమయంలో కొందరు ఎంపీలు నిరసన వ్యక్తంచేశారు. మారణహోమం అంటూ నినాదాలు చేశారు. దాంతో వారిని చట్టసభ నుంచి బయటకు పంపివేశారు. ఈ నిరసనలపై ట్రంప్‌నకు స్పీకర్ క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారమంతా గమనించిన ట్రంప్.. సమర్థవంతంగా పనిచేశారని చమత్కరించారు. దాంతో సభ్యులంతా చిరునవ్వులు చిందించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. అక్కడ ఇజ్రాయెల్ చట్టసభ్యులు అగ్రరాజ్య అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. కాల్పులు ఒప్పందం చేసినందుకు గానూ.. రెండున్నర నిమిషాలు పాటు లేచి నిలబడి కరతాళధ్వనులతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఇజ్రాయెల్‌కు అమెరికా ఎప్పుడూ తోడుగా ఉంటుందని హామీనిచ్చారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో కాస్త గందరగోళం నెలకొంది. ట్రంప్ మాట్లాడుతున్న సమయంలో పాలస్తీనా-ఇజ్రాయెల్ జాయింట్ పొలిటికల్ పార్టీకి చెందిన ఎంపీ ప్లకార్డు ప్రదర్శించారు. 'పాలస్తీనాను గుర్తించాలి' అంటూ నినాదాలు చేశారు.

# రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. కాగా రాహుల్ చేసిన ఆరోపణలు భాజపా నేతలు, ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు. తాజాగా దీనిపై పిల్ వేయగా సుప్రీం తిరస్కరించింది. ఎన్నికల జాబితాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయంటూ లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల జాబితా అవకతవకలపై ఆగస్టు 7న రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ న్యాయవాది, కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ పాండే ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల జాబితా సన్నాహకాలు, నిర్వహణ, పబ్లికేషన్ విషయాల్లో ఈసీ పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోర్టును ఆయన కోరారు. అర్థవంతమైన వెరిఫికేషన్, ఆడిట్, పబ్లిక్ స్క్రూటినీకి వీలుగా మెషీన్-రీడబుల్ ఫార్మెట్‌లో ఎన్నికల జాబితాను పబ్లిష్ చేయాలని కూడా కోరారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, అక్టోబర్ 13: హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల పర్వం మొదలయ్యింది. నామినేషన్లను స్వీకరించడానికి చివరి తేదీ అక్టోబర్ 21 మంగళవారంగా నిర్ణయించింది. . అలాగే నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 22 బుధవారం నాడు జరుగుతుంది. అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేదీగా అక్టోబర్ 24 శుక్రవారంగా నిర్ణయించారు. పోలింగ్ నవంబర్ 11న నిర్వహిస్తారు. అలాగే ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరిపి అదేరోజు ఫలితం ప్రకటిస్తారు. అభ్యర్థులు తమ నామినేషన్లను షేక్‌పేట్ తాసీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. నామినేషన్లను ఫారం-2బిలో దాఖలు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థి తప్పనిసరిగా ఫారం-26లో అఫిడవిట్‌ను సమర్పించాలి. అన్ని పత్రాలపై అభ్యర్థి సంతకం, నోటరీ సంతకం, నోటరీ సీల్‌తో నోటరైజ్ చేయాలి. అక్టోబర్ 19 ఆదివారం, అక్టోబర్ 20 దీపావళి తేదీల్లో పబ్లిక్ సెలవులు కారణంగా నామినేషన్లను స్వీకరించబడవు. ఇక ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి కనీసం 25 సంవత్సరాలు నిండి ఉండాలి. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులకు నియోజకవర్గానికి చెందిన ఒక్క ఓటరు ప్రపోజర్‌గా ఉండాలి. ఇతర అభ్యర్థులకు మాత్రం నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు ప్రపోజర్లుగా ఉండాలి. అలాగే సెక్యూరిటీ డిపాజిట్ విషయానికి వస్తే జనరల్ కేటగిరీకి రూ.10,000, ఎస్సీ/ఎస్టీ కేటగిరీకి కుల ధృవీకరణ పత్రంతో పాటు రూ.5,000 నగదు చెల్లించాలి.

# జూబ్లీహిల్‌లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ

- బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరును ప్రజలు గుర్తించారు
- బిజెపికే గెలుపు అవకాశాల ఉన్నాయి
- నేడు అభ్యర్థిని ప్రకటిస్తామన్న రామచంద్రరావు



హైదరాబాద్, అక్టోబర్ 13:జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఇందుకు సంబంధించి ప్రధాన పార్టీలు వారి అభ్యర్థుల ఖరారుపై సన్నాహాలు మరింత దూకుడును పెంచాయి. రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ.. అనేక మంది విద్యావంతులు, మేధావులు బీజేపీలో చేరుతున్నారని.. మంగళవారం నాటికి జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు .అక్కడ కాంగ్రెస్ పోటీ చేస్తుందా, లేక మజ్లిస్ పోటీ చేస్తుందా అనేది ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం మజ్లిస్ అభ్యర్థి కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేస్తున్నాడు. హస్తం గుర్తుతోనే పతంగిని ఎగరేస్తున్నారు. ఇది జూబ్లీహిల్స్ ప్రజలను మోసం చేయడమే అని అన్నారు. ఇకపోతే, జూబ్లీహిల్స్‌ను ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని.. అక్కడ ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా లేదన్నారు. ఇంకా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. అవన్నీ 420 కేసులే అన్నారు. బీజేపీనే గెలిపించాలని ప్రజలను కోరుతున్నామని ఆయన అన్నారు. నిజమైన ప్రతిపక్షంగా మేమే కాంగ్రెస్‌ను నిలదీస్తాం అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, బిఆర్ఎస్ పార్టీలో గెలిచినవాళు ఆ పార్టీలో ఉంటారో లేదో తెలియదన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గతంలో మజ్లిస్ నుంచి పోటీ చేశారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మజ్లిస్ అధినేతను ఆయన కలిశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పాలనను జూబ్లీహిల్స్ ప్రజలు చూశారు. ఈ రెండు పార్టీలు నగరాన్ని అధ్వానంగా తయారు చేశాయి. విశ్వనగరం చేస్తామన్న భారత రాష్ట్ర సమితి.. విషాద నగరంగా మార్చింది.

# ఇచ్చిన హామీలకు రేవంత్ మంగళం

(మొదటి పేజీ తరువాయి)

అసాధ్యం అన్న విషయం రేవంత్‌కే తెలుసునని ఎద్దేవా చేశారు. ఇది కేవలం ఓట్ల కోసమే చేస్తున్న రాజకీయ నాటకమని, గెలవలేక పక్క దారులు పడుతున్నారని ఆయంబ విమర్శలు గుప్పించారు. ఒక్క ఇంట్లోనే 40 దొంగ ఓట్లు రాయించుకున్నారని విమర్శించారు. గత ఎమ్మెల్యే గోపీనాథ్ మరణంపై ఆయన సంతాపం వ్యక్తం చేస్తూ.. ఆ కుటుంబం అనాధ కాదు. ఆ కుటుంబానికి మేమందరం అండగా ఉన్నాం. ఈరోజు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరం జూబ్లీహిల్స్‌లో వారికి బలం ఇవ్వడానికి వచ్చాం అని అన్నారు. ఇక జూబ్లీహిల్స్‌లో పోరు మొదలైందని.. ప్రజలు మన దిక్కు ఉన్నారని, నిజం మన దిక్కు ఉంది, ధర్మం మన దిక్కు ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ మోసం చేసినందుకు ప్రజలు స్వయంగా సమాధానం చెబుతారని.. మోసపోయిన ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ఈసారి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని పేర్కొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లకు సత్వర చికిత్స

(మొదటి పేజీ తరువాయి)

పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలన్నారు. ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు

# ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి భట్టి పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం పూరన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్, కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డితో భట్టి ఫోన్‌లో మాట్లాడించారు. సీఎం రేవంత్ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారని.. పూరన్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారని ఈ సందర్భండి భట్టి విక్రమార్క తెలిపారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను పరామర్శించడానికి వచ్చిన హర్యానా చీఫ్ సెక్రటరీ అనురాగ్ రస్తోగితో డిప్యూటీ సీఎం విక్రమార్క మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి సూసైడ్ నోట్ ఆధారంగా ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి పూరన్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

మల్కాజిగిరి


Volume : 1
Issue No : 98

మంగళవారం,
అక్టోబర్ 14, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## ఎవ్వరి కోసం ఈ మూగ జీవి బలి ఇదెక్కడి ఆచారం



నమస్తే భారత్, ,,13-10-2025 నారాయణపేట జిల్లా,మక్తల్ మండలంలోని : అసలు ఏం జరుగుతుంది మాద్వార్ గ్రామంలో నారాయణపేట జిల్లా మక్తల్ మండల్ మద్వా ర్ గ్రామంలో ఆదివారం రాత్రి సమయంలో ఊరికి బయట ఒక మేక పిల్లని గొంతు కోసి గుమ్మడికాయ కొట్టి ఒక 50 నిమ్మకాయలు కట్ చేసి పడేశారు మక్తల్ నుంచి వివిధ రకాలైన ఉపాధి నిత్యం పని ముగించుకొని వచ్చేవాళ్ళు భయపడ్డారు అసలు ఏం జరుగుతుం అన్ని గ్రామ ప్రజలు బైందోలన ఆలోచనలు ఉన్నారు ఎవరు చేశారు ఈ పని ఎవరి కోసం ఈ మేక పిల్ల బలి ఈ మంత్ర తంత్రం ఎన్నడు లేని విధంగా కని విని రీతిలో మద్వార్ జరుగుతున్న పరిణామం ఏంటిది ఒక మూగ జీవిని బలి ఇచ్చారు అసలు ఎవరి కోసం లేదా గ్రామానికి ఏమైనా చేశారా అసలు ఎవరు వాళ్ళు ఆలోచనలో గ్రామ ప్రజలు

## జాన్ మీయా మృతి బాధాకరం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్
- మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన నేతలు



నమస్తే భారత్ :-మరిపెడ :గ్రామ పంచాయితీ యూనియన్ మరిపెడ మండల అధ్యక్షులు ఎస్కే జాన్ మియా మృతి చాలా బాధాకరమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. సోమవారం ఎల్లంపేట స్టేజి లోని వారి స్వగృహంలో జాని మియా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ యూనియన్ రాష్ట్ర మహాసభలు జిల్లాలో జరగనున్న సందర్భంలో జాని మియా మృతి చెందడం ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. జాను మియా ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. వారి మృతికి జోహార్లు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి మొయినుద్దీన్,
బండ్ల అప్పిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మారపు సుధాకర్ మండల నాయకులు యాదగిరి, హుస్సేన్, యాకయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
## డాక్టర్ గుగులోతు రవి వైద్యాధికారి



నమస్తే భారత్ :-మరిపెడ :వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రవి తెలిపారు.సోమవారం మరిపెడ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అబ్బాయిపాలెం ఆయుషమాన్ ఆరోగ్య మందిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. డాక్టర్ రవి మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలనా పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు అదేవిదంగా దోమల నిర్మూలన మరియు సీజనల్ వ్యాధుల పై తగిన సూచనలు సలహాలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత మరియు మురుగు కాలువల్లో మురుగునీరు నిల్వ కుండ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మురుగు కాలువల్లో మురుగునీరు ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయ్యాలన్నారు దోమల వల్ల మలేరియా, చికెన్ గునియా, డెంగ్యూ, పైలేరియా, వంటి వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ కోసం సర్వే నిర్వహించి ఆంటీ లారెల్ నీటి తొట్లలో మరియు టైర్లు. కూలర్లు, ప్లాస్టిక్ కంటెయినర్లు నీరు నిల్వ లేకుండా చేయాలన్నారు . ప్రతి ఒక్కరు కూడా సీజనల్ రోగాలపై అప్రమత్తంగాఉండి, రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.అదేవిదంగా బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులకు ప్రతి నెల పరీక్షించి ఆన్లైన్ చేసి మందులు పంపిణి చేయాలన్నారు.ఈ కార్యక్రమం సూపెర్వైసోర్ మాధవి, తరణి, విజయ, ఆశ జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## కుల వివక్ష వల్లే దళిత ఐపీఎస్ అధికారి మృతి

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి**



నమస్తే భారత్ :-మహబూబాబాద్ :హర్యానాలో ఆంధ్రప్రదేశ్ కు. చెందిన దళిత ఐపీఎస్ అధికారి పోరన్ కుమార్ కుల వివక్ష అవ మానాన్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం అత్యున్నత విచారకరమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ ఘటనపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు ఐపీఎస్ అధికారి స్థాయిలో ఉన్న దళితుడికే ఇంత అవమానం జరిగితే సామాన్య దళితుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతం పేరుతో సమాజాన్ని
విష తూల్యం చేస్తున్నాయని దీన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు అధికారి కుటుంబానికి కేంద్రం అండగా నిలవాలని కోరారు

## అన్నదాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

**దుర్గా భవాని ప్రత్యేక పూజల.పట్టు వస్త్రాలు కలుశాన్ని సమ్మి గౌడ్ కు అందజేత**



నమస్తే భారత్ :-కేసముద్రం :మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్ల పూసపల్లి గ్రామం లో అన్నదాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా దేవి ప్రత్యేక పూజల్లో తొమ్మిది రోజులపాటు ఉన్నటువంటి కలుశాన్ని,ప్రతిరోజు అమ్మవారి అలంకరణలో భాగంగా ఉన్న పట్టు వస్త్రాలను తాళ్లపూస పల్లి అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ యువత సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి అందజేశారు.ఈ సంద ర్భంగా. సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ. ఆ దుర్గామాత తల్లి పూజలతో వర్ధిల్లిన పట్టు వస్త్రాలు,కలుశం అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీకి, నాకు అందేలా చేసిన దుర్గామాతకు, అసోసియేషన్ కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమలాకర్,రాజు, మధుకర్,నరేందర్, విక్రమ్,శివరామకృష్ణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలి.కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్



ఉట్కూర్ మండలం / నమస్తే భారత్ :కల్లుగీత వృత్తి చేస్తూ సహజ మరణం పొందిన గీత కార్మికుడి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహకారం అందించే గీతన్న బీమా పథకాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.సోమవారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేతివృత్తులలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని,అలాంటి వృత్తిని కల్లుగీత కార్మికులు గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ కుటుంబాల పోషణ కోసం చేస్తున్నారని,ప్రభుత్వాలు ఎన్ని మారిన గీతన్నల తలరాతలు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలకు గీత కార్మికుల సంక్షేమాన్ని,వృత్తిని ఆధునికీకరించాలనే చిత్తశుద్ధి లేకపోవడం వల్ల గౌడ గీత కార్మిక కుటుంబాలు చాలా దుర్భర పరిస్థితిలో ఉన్నాయన్నారు. భవిష్యత్తులో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో అమరుల స్ఫూర్తితో చైతన్యమై,ప్రభుత్వాలను మెడలు వంచి మేల్కొనే విధంగా ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉన్నదని అందుకు కల్లుగీత కార్మిక సోదరులంతా పెద్ద ఎత్తున కదలాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయిస్తూ నీటి వసతి కల్పించాలని,పెన్షన్ రూ.నాలుగు వేలు ఇవ్వాలని,ప్రతి గీత కార్మికుడికి మోటార్ సైకిల్ ఇవ్వాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు రవి గౌడ్,వెంకప్ప గౌడ్,
సురేందర్ గౌడ్,పూజారి నారాయణ గౌడ్,నరసింహా గౌడ్,సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే సేవా దృక్పథం అలవర్చుకోవాలి





నమస్తే భారత్ :-తొర్రూరు :విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు తెలిపారు. మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్యాంపులో భాగంగా మూడవరోజు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సోమవారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా 50 మంది వాలంటీర్లు ఆసుపత్రి ఆవరణలో పేరుకుపోయిన వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించారు. ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగస్వాములైన విద్యార్థులను డాక్టర్ సుగుణాకర్ రాజు, వైద్యాధికారి బి. నందనాదేవిలు అభినందించారు.డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ.విద్యార్థుల్లో సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రత్యేక శిబిరాలు దోహద పడతాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు సేవా భావం పెంపొందించేందుకు, సమాజం పై అవగాహన కల్పించేందుకు ఎన్ఎస్ఎస్ క్యాంపులు అభినందనీయమన్నారు. దేశ భవిష్యత్తుకు విద్యార్థులే మూలమని, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యులు మీరాజ్, ప్రియాంక, శంకర్, మానస, అధ్యాపకులు చైతన్య, రజిని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పూజ, లావణ్య, భవాని, శ్రావ్య, మమత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తులపై అవగాహన అవసరం



నమస్తే భారత్ :-తొర్రూరు :ప్రకృతి విపత్తులపై అందరికీ అవగాహన అవసరమని మేరా యువ భారత్ జిల్లా యూత్ కోఆర్డినేటర్ బానోతు వీరన్న నాయక్ తెలిపారు.మేరా యువ భారత్, సన్ రైజర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలోని వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రపంచ విపత్తు కుదింపు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రకృతి విపత్తులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వీరన్న నాయక్ మాట్లాడుతూకాలానుగుణంగా ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నప్పటికీ వాటి తీవ్రతను తగ్గించడంలో భారత్ అనుకూల చర్యలు చేపడుతుందన్నారు. విపత్తుల కారణంగా ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం జరుగుతుందని, అలాంటి సమయంలో అందరూ ఆపన్నులకు అండగా నిలవాలని కోరారు.విపత్తుల ప్రభావాన్ని నివారించడానికి, వాటి నుంచి కోలుకునేలా చేపట్టే చర్యల్లో యువత,
విద్యార్థులు భాగస్వాములు కావాలని, నష్టపోయిన వారిని ఆదుకునేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జాటోతు రమేష్, వైస్ ప్రిన్సిపాల్ అశోక్, డైరెక్టర్ భూక్య శ్రీనివాస్, మచ్చ సాగర్,
విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో సేవా తరుణి కి సెకండ్ అవార్డు



నమస్తే భారత్ :-తొర్రూరు :సేవా తరుణి ప్రెసిడెంట్ లయన్ శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి కి డిస్టిక్ సెకండ్ బెస్ట్ క్లబ్ అవార్డు లభించింది.తాజాగా వరంగల్ నాని గార్డెన్స్ లో జరిగిన 2025-26 సంవత్సరానికి జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ఆధ్వర్యంలో జరిగిన ఫస్ట్ క్వాటర్ అవార్డ్స్ అండ్ మిషన్ 1.5 లో జిల్లాలో 77 క్లబ్బులు పోటీ పడగా ఆల్ గ్లోబల్ కాజెస్ పూర్తిచేసిన క్లబ్ గా తొర్రూరు సేవా తరుణి కి సెకండ్ బెస్ట్ క్లబ్ అవార్డు వచ్చింది.ఎల్సిఐఎఫ్ ఏరియా లీడర్ లయన్ దీపక్ బట్టా చార్య చేతుల మీదుగా క్లబ్ ప్రెసిడెంట్ శ్రీదేవి రెడ్డి, సెక్రటరీ పద్మావతి, జిఎల్టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరు శారద,డిస్టిక్ క్యాబినెట్ మెంబర్స్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి, లయన్ వజినపల్లి శైలజ,లయన్ ఉమా రెడ్డిలు అవార్డును స్వీకరించారు. అనంతరం శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు 340 సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.రాబోయే రోజులో మరిన్ని కార్యక్రమాలు చేస్తామన్నారు.ఈ అవార్డు రావడానికి సహకరించిన క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య ఐపిడి జి,ఎఫ్ విడి జి,ఎస్ వి డిజి,, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్, గ్యాట్ లీడర్స్, ఆర్ సి, జెర్సీలు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ బకాయిలు విడుదల చేయాలి



నమస్తే భారత్ :-తొర్రూరు :బెస్ట్ అవైలబుల్ పథకం కింద చదువుకునే విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ విద్యార్థుల తల్లిదండ్రుల సంఘ నాయకులు సోమవారం పాఠశాల ముందు ధర్నా చేసి ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ పథకం కింద చదువుకుంటున్న ఎస్సీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులకు విద్యను అందించేందుకు పాఠశాల యాజమాన్యాలు ముందుకు రావడం లేదని, ఏడాదికి డే స్కాలర్ కు రూ.28 వేలు, రెసిడెన్షియల్ కింద రూ.42 వేలచొప్పున ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కార్పొరేట్ విద్యాసంస్థలు భోజనం, దుస్తులు, పుస్తకాలు, వసతి వంటి సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు రావడం లేదన్నారు.రెక్కాడితే గాని డొక్కాడని దళిత కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం చేయూత అందించకపోతే చదువు మధ్యలోనే ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల బకాయిల చెల్లించి ఎస్సీ విద్యార్థుల విద్య సజావుగా సాగేలా చూడాలని, లేనిపక్షంలో ఆందోళనలను చేపడతామని అన్నారు.ఈ సమావేశంలో బెస్ట్ అవైలబుల్ పేరెంట్స్ కమిటీ డివిజన్ అధ్యక్షుడు మహంకాళి సాయి మల్లు, డివిజన్ ప్రధాన కార్యదర్శి హెచ్.మహేందర్, కోశాధికారి శివార్ల నగేష్ బాబు, పెద్ద వంగర మండలం టిఆర్ఎస్ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నరసింహుల పేట మాజీ జెడ్పిటిసి ధర్మారపు వేణు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు హెచ్ యాకయ్య, తల్లిదండ్రులు ఆంజనేయులు, వేర్పుల ఐలయ్య, అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అమీర్, ఆడెపు కిషోర్,రవి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మేడారం కొత్తూరు సమ్మక్క సారాలమ్మ తాడ్వాయి మండలం మాటిచ్చావ్ సీతక్కమాట తప్పితే ఉద్యమమే



- **మేడారం మహా జాతర సందర్భంగా పంట నష్టపోతున్న రైతు భూములకు ఎకరానికి యాభై(50) వేల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్**

ములుగు జిల్లా నమస్తే భారత్ (ప్రతినిధి) :మేడారం జాతర పంట నష్టపరిహార సాధన సమితి ఆధ్వర్యంలో మేడారం జాతర సందర్భంగా రెండవ పంట నష్టపోతున్న మేడారం ఊరట్టం నార్లాపూర్ వెంగళపూర్ గ్రామాలకు చెందిన కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జరిగిందిఈ సమావేశంలో ముఖ్య అతిధిగా రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారుఈ సమావేశంలో కమిటీ అధ్యక్షుడు ఆలం కృష్ణార్జున్ అధ్యక్షతన మాట్లాడుతూ మేడారం జాతర సందర్భంగా ఇక్కడి ప్రాంత రైతులు 2వ పంట పూర్తిగా నష్టపోవడం జరుగుతుందిఈ సందర్భంగా గత నెలలో మంత్రి సీతక్క గారికి మరియు జిల్లా కలెక్టర్ గారికి మేడారం జాతర పంట నష్టపరిహార సాధన సమితి ద్వారా రైతుల సమస్యల మీద వారికి మెమొరాండం ఇవ్వడం జరిగిందివారు దసరా తర్వాత నష్టపోతున్న రైతుల భూములు సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని మంత్రి సీతక్క గారు చెప్పారు కానీ దసరా పండగ అయిపోయి పది రోజులు పూర్తి అయినా ఇప్పటి వరకు సర్వే నిర్వహించలేదు కావునా మంత్రి గారు మాట మీద నిలబడి, ఈ వారంలో సర్వే చేయించి, ప్రభుత్వానికి నివేదిక పంపి పంట నష్టపరిహార ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో తదుపరి కార్యాచరణ ప్రణాళిక మొదలుపెడతాము అని తెలిపారుఈ కార్యక్రమంలోఆలం సమ్మారావు మాజీ సర్పంచ్ లు చిడం బాబురావు,గొంది శ్రీధర్, గుర్రం సమ్మిరెడ్డి, సిద్దబోయిన శివరాజ్,గడ్డం అరుణ.అజ్మీర రతన్ సింగ్,గోపనబోయిన కొమురయ్య, జంగ హనుమంతరావు,
జీడి బాబురావు, అల్లెం కిరణ్, సోలం వెంకన్న, గోపాలపురం సతీష్, తాడూరీ సుభాష్ రెడ్డి, మొక్క నరేందర్, చిర్ర సంజీవ్ రెడ్డి, మొక్క భాస్కర్, సంకె ప్రణయ్, పబ్బోజు శంకరాచారి,కొప్పుల బతుకమ్మ, కోరం సమ్మక్కతదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ఉత్తమ అధ్యాపకునికి సన్మానం



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన జడ్చర్ల బిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నరసింహ రావు కళ్యాణి గారిని హిందీ ప్రచార సమితి నిర్వాహకులు,అధ్యక్షులు మరియు హిందీ ఉపాధ్యాయులు పూలమాల, శాలువ మరియు నారికేళం తో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు హరినారాయణ భట్టడ్ మాట్లాడుతూ పేట జిల్లాకు చెందిన డాక్టర్ నర్సింహా రావు కళ్యాణి విద్యార్థులకు ఆదర్శం అని అన్నారు.వీరి విద్యార్థులు రాష్ట్ర,దేశ,విదేశాలలో ఉన్నతమైన స్థానంలో ఉన్నారని తెలిపారు.ఎంతో మంది విద్యార్థులను భావిభారత పౌరులుగా చేసినందుకు సరి అయిన గౌరవం లభించిందని హర్షం వ్యక్తం చేశారు.ప్రతి ఉపాధ్యాయుడు వారిని ఆదర్శం తీసుకొని చక్కగా బోధించి ,గొప్ప విద్యార్థులను తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమర్ నాథ్ కాంబ్లే, సుఖ్ దేవ్,రాకేష్,హెచ్. నర్సింహా,విఠల్ రావు, బల్బీర్,దీపక్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులను క్లియర్ చేయాలి.జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్ :** భూ భారతి దరఖాస్తులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి దరఖాస్తులు, నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ, సాదా బైనామా, భారత్ మాల అక్విటెన్స్, నిషేధిత భూముల జాబితా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఓ కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది వివరాలను ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామచందర్ నాయక్, ఆర్డీఓ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సుశ్రీత్ దరహాస్ మరణం బాధాకరం

- సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్
- లైన్ ఇన్స్పెక్టర్ మేడి శ్రీను ను పరామర్శించిన సమ్మయ్య గౌడ్



**నమస్తే భారత్ :-కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన లైన్ ఇన్స్పెక్టర్ మేడి శ్రీను-కవిత ల కుమారుడు సుశ్రీత్ దరహాస్(ధోని) అకాల మరణం చెందడంతో విషయం తెలిసిన వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శ్రీను కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి సుశ్రీత్ ధరహాస్ చిత్ర పటం వద్ద నివాళులర్పించి అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ, కాలనీవాసులు అందే గురువయ్య,మేడి సుధాకర్,సారంపల్లి పెద్ద వెంకట్ రెడ్డి,భానోత్ కిషన్ నాయక్,శీలం నవీన్,యూత్ కమిటీ సభ్యులు అందే అనిల్, అందే సునీల్,మట్టే రాఘవ,మేడి నవీన్, మేడి మోహన్,మట్టే ఉదయ్,అందే చింటూ, అందే నవీన్,దడిపల్లి యాకూబు,కంటిపూడి కవిత,గడిపెల్లి ఉమా, అందే లక్ష్మి,మట్టే పద్మ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సేవలో మంచి గుర్తింపు: ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చొప్పల శ్రీనివాస్

**నమస్తే భారత్, (పోడూరు), అక్టోబర్ – 13 :** నాడు సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో తెలుగుదేశం పార్టీని అన్న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించారు. ఈ క్రమంలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పాలకొల్లు శాసనసభ్యులు, రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పార్టీ అభివృద్ధికి పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని, నిబద్ధత అంకితభావంతో పనిచేసే వారికి టిడిపి ఎప్పుడూ మంచి గుర్తింపునిస్తుందని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చొప్పల శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు ఎమ్మెల్యే, రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పార్టీ బలోపేతానికి కృషి చేసేవారిని గుర్తిస్తారు అన్నారు. సామాన్య కార్యకర్తగా ఉన్న తనను గుర్తించి మండల కమిటీలో స్థానాన్ని కల్పించిన మహోన్నత నాయకుడు అన్నారు. బూత్ కమిటీ కన్వీనర్ గా పదేళ్లపాటు 10 బాధ్యతలు అప్పగించడం



సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తనను నియమించినందుకు, నాసతీమణి రాజమణికి జిన్నూరు సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యురాలుగా పదవి బాధ్యతలు అప్పగించినందుకు ఆయనకు రుణపడి ఉంటారని, ఆయన తనకిచ్చిన పార్టీ బాధ్యతలను శక్తి వంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పార్టీలో తన పదవిని బలపరిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిన్నూరులో టిడిపి కుటుంబ సభ్యులందరికీ తనకిచ్చిన పదవి బాధ్యతలకు కృతజ్ఞత కలిగినవాడనై, పార్టీ, గ్రామ కమిటీ తనపై పెట్టిన నమ్మకాన్ని పూర్తి న్యాయం చేస్తానని, మంత్రి రామానాయుడు, పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పార్టీ ప్రతిష్టకు గౌరవానికి బలోపేతానికి కృషి చేస్తానని, గ్రామ కమిటీ సభ్యులందరికీ పేరు పేరు చొప్పున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చొప్పల శ్రీనివాస్, రాజమణి దంపతులను పలువురు అభినందించారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎస్పీ



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :** జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్పీ, డాక్టర్ వినీత్.సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణ కు సమన్వయంతో పని చేయాలని సూచించారు. శాఖ పరమైన వివిధ అంశాల పై వారు చర్చించారు.

# అభినయంతో అలరించిన చిన్నారి హితిక

- ప్రముఖ నాట్య గురువు సజని వల్లభనేని చేతుల మీదుగా మెమొంటోలు, ప్రశంస పత్రం అందుకున్న చిన్నారి హితిక

**నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్13:** అద్భుతమైన ఆహాభావాలతో, అభినయంతో అలరించిన చిన్నారి నృత్యం వీక్షకులను మంత్రముగ్ధుల్ని చేసింది. దేవీ నవరాత్రుల సందర్భంగా మహతి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సంగీత నృత్య నిరాజనం, హైదరాబాద్ నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణానికి చెందిన 8 వ తరగతి విద్యార్థిని హితిక బ్రహ్మాంజలి అనే గానంపై




ప్రదర్శించిన కూచిపూడి నృత్యం పాటు ప్రదర్శించిన అహాభావాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకునే విధంగా చిన్నారి హితిక నృత్యాలు చేసింది. ఇప్పటికే ఎన్నో ప్రదర్శనలు చేసి పలువురి మన్ననలు పొందింది. ప్రభోదయ డాన్స్ మరియు మ్యూజిక్ అకాడమి చెందిన గురువు రంజు ప్రవీణ వద్ద శిక్షణ ఇప్పిస్తున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది కళాకారులూ ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు అభిమానులను ఎంతగానో అలరించింది.చిన్నతనం నుంచి నృత్య కళపై ఆసక్తి కలపరుస్తూ ఉన్న చిన్నారులను అభినందిస్తూ ప్రముఖ నాట్య గురువు సజని వల్లభనేని చేతుల మీదుగా మెమొంటోలు, ప్రశంస పత్రం చిన్నారి హితిక అందుకున్నారు.

# బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చాలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :** నారాయణ పేటను బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.బాల్య వివాహ ముక్త భారత్ లో యాక్సెస్ టూ జస్టిస్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామ్యంతో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో విజన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార బోర్డులను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్ పాల్గొన్నారు.అనంతరం విజన్ ఎన్ జీ వో సమన్వయ కర్త రవి కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో 450 జిల్లాల్లో పనిచేస్తున్న 250 కీ పైగా ఎన్ జి ఓ లు, ప్రభుత్వంతో పాటు ఇతరుల మద్దతు తో గత రెండేళ్లుగా దాదాపు 4 లక్షలు బాల్య వివాహాలు నిరోధించడంలో సహాయపడిందన్నారు. అలాగే గ్రామాల లో, పట్టణాలలో బాల్య వివాహాలు నిర్వహించ వద్దని, పూజారులకు, ఫాస్టర్ మరియు ఇమామ్ లకు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నారాయణపేట జిల్లా బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో తమ సంస్థ పని చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో , జిల్లా ప్రాజెక్టు అసోసియేట్ నరేష్, కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ రమేష్, స్వప్న పాల్గొన్నారు.

# టిడిపి తెలుగు యువత అధ్యక్షుడిగా జడ్డు సూరి హ్యాట్రిక్

**నమస్తే భారత్, పోడూరు, అక్టోబర్ – 13 :** కార్యదీక్ష, క్రమశిక్షణ, నిబద్ధత, పట్టుదల తెలుగుదేశం పార్టీ నియమ నిబంధనలు. క్రమశిక్షణ, అంకితభావంతో పార్టీ ప్రతి ప్రతిష్టకు, బలోపేతానికి నాయకులకు కార్యకర్తలకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. చిన్నతనం నుంచి తెలుగుదేశం పార్టీపై ఉన్న అభిమానం, ఆయన పార్టీ సేవలో మంచి గుర్తింపును తెచ్చాయి. అందుకే యుక్తవయసులోనే పాలకొల్లు ఎమ్మెల్యే, రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమల రామానాయుడు సారధ్యంలో పార్టీ సేవలకు గాను మండల తెలుగు యువత అధ్యక్షునిగా మూడోసారి ఎన్నిక కావడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ఉన్నతమైన తెలుగుదేశం పార్టీలో మండల తెలుగు యువత అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర జలవనురుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆచంట ఎమ్మెల్యే పితాని



సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికను బలపరిచి తెలుగు యువత మండల అధ్యక్షుడిగా ఎందుకు కారణమైన జిన్నూరు టిడిపి కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి సీనియర్ నాయకుల అడుగుజాడల్లో నడుస్తూ పార్టీకి అభివృద్ధికి కృషి చేస్తారని జడ్డు సూరి తెలిపారు.పాలకొల్లు ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు, లంకలకోడేరు డిసి గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు దేవళ్ల ప్రసాద్, మాజీ సర్పంచి పాలవలస తులసిరావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు పెన్మెత్స విశ్వనాథరాజు, ధనుంజయ్, తెలుగు యువత అధ్యక్షుడు జడ్డు సూరి, మట్టపర్రు నీటి సంఘం అధ్యక్షులు దేవళ్ల కోటి శ్రీరామమోహన్, కుక్కల సత్యనారాయణ, గుబ్బల శ్రీరామ్, జి.గోపాలకృష్ణ (జీకే), శంకు సుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు రామలింగేశ్వరరావు, జిన్నూరు మాజీ ఉప సర్పంచి యరకల శ్రీనివాస్, టిడిపి నర్సాపురం పార్లమెంటరీ విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి శంకు సుబ్రహ్మణ్యం, తదితరులు అభినందించారు.

# ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్





**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను చట్ట ప్రకారం వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, పోలీసు అధికారులకు తెలిపారు.సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలో వివిధ మండలాల నుండి 04 ఫిర్యాదులు రాగా వాటిని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, పరిశీలించి పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులను పెండింగ్లో ఉంచరాదని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు స్వయంగా ఫోన్లో మాట్లాడి తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టబడి ఉంటారని ప్రతి ఒక్కరూ చట్టపరమైన మార్గాల్లోనే తమ సమస్యలు తెలియజేయాలని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని ఎస్పీ, తెలి పారు. ప్రస్తుతం టెక్నాలజీ తో పాటు సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని ప్రజలు వా టిపై జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమా చారం ఇవ్వాలని, ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# స్టేటస్-కో ఆర్డర్ పేరుతో ప్రభుత్వ భూమి కబ్జా

- స్టేటస్-కో నిబంధలను ఉల్లంగిస్తున్న పిటిషనర్
- ఆర్డర్ కాల పరిమితి ముగిసిన చర్యలు తీస్కోని అధికారులు
- నాట్ టూ ఇంటర్ఫియర్ ఆర్డర్ ఉందని ఫిర్యాదు దారులకు తప్పుదోవ పట్టిస్తున్న అధికారులు
- హైడ్రా పై భారం వేసి చేతులు దులుపుకున్న రెవిన్యూ చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్






**నమస్తే భారత్, కుత్బుల్లాపూర్ :** జ్యూడిషియల్ వ్యవస్థను మోసం చేస్తూ తెలంగాణ గౌరవ హై కోర్టునే తప్పు దోవ పట్టిస్తూ అసైన్డ్ తోపాటు ప్రభుత్వ భూమి కబ్జాకు పాలుపడ్తున్నారు కొందరు ప్రబొద్దులు. 2024వ సంత్సరంలో 75 గజాల నాలుగు ప్లాట్లలకు నిర్మాణ అనుమతులు ఇవ్వాలని దుండిగల్ మున్సిపాలిటీకి టిఎస్బిపాస్ కు దరఖాస్తు చేసుకుంటే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు అనుమతులు ఇవ్వడంలేరని కోర్టును ఆశ్రయించి పిటిషన్ వేశారు. అది అడ్మిషన్ సమయంలోనే ఆకేసుకు "నో ఆర్డర్ యజ్ టూ కాస్ట్" అంటూ పిటీషన్ సస్పెండ్ చేస్తూ డిస్పోజ్ చేసింది. చింతపండు చచ్చిన పులుపు చావలేదు అన్నట్లుగా, బుద్ధి మార్చుకోకుండా కొన్నేళ్లు సైలెంటుగా ఉండి, రాష్ట్ర ప్రభుత్వం మారగానే మల్లి కోర్టును ఆశ్రయించి తహసీల్దార్ నోటీసును సవాల్ చేస్తూ న్యాయస్థానం నుండి స్టేటస్-కో ఆర్డర్ తెచ్చుకొని, ఆర్డర్ యొక్క నిబంధనలు ఉల్లంగిస్తూ, నిర్మాణ పనులు చేపడుతూ., జులై 2025లో ముగిసిన స్టేటస్-కోను చూపిస్తూ అసైన్డ్ భూమితో పాటు, దాదాపు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేస్తున్నారు అక్రమార్కులు.

**వివరాలు ఇలా ఉనాయి** మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్-గండి మైసమ్మ మండలం పరిధిలోని దొమ్మర పోచంపల్లి గ్రామం సర్వే నెంబర్ 120, 120/1, 120/1/లో ఉన్న ప్రభుత్వ జాగాలో అప్పమాగారి రామ్ రెడ్డి అనే వ్యక్తి కనుసన్నంలో సీసీ కెమెరాల పహారాలో రాత్రనక పగలనక గదులు నిర్మిస్తున్నారు. ప్రభుత్వ రికార్డులో సర్వే నెంబర్ 120లో దాదాపు స్థలం ప్రభుత్వానిదని రికార్డుల్లో ఉండగా అందులో కొంత భాగం అస్సైన్డుగా ఉంది. అయితే కొంతకాలం క్రింద భూపెత్తందారులు, వ్యాపారాలు స్థానికంగా ఉన్న రైతులు అస్సైనీలు వద్ద, ప్రస్తుతం కోట్ల విలువ చేసే భూమిని వేల రూపాయలకు కొన్నుకున్నారు. కానీ అయొక్క భూమిలో నిర్మాణాలు చేపట్టరాదు. కొందరు అతితెలివితో వారు కొన్నదానికన్నా ఎక్కువ, ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారు.





ఒకవేళ నిర్మాణాలు చెయ్యాలన్న మార్కెట్ విలువ ప్రకారం జిల్లా కలెక్టర్, సిసిఎల్ఏ, ప్రభుత్వం వద్ద నుండి క్లీరెన్సు పొందాలి. కానీ అలాంటి రూల్స్ ఏమి పాటించుకోకుండా నిర్మాణాలు చేపడితే అవి కూల్చివేత చేపట్టే హక్కు స్థానిక తహసీల్దార్ కు ఉన్న ఎలాంటి చర్య తీసుకోవడం లేదు. నాట్ టు ఇంటర్ఫియర్ ఆర్డర్ ఉందని సాకులు చెప్తున్నారు. హైడ్రాకు ఫైలును ఫార్వడ్ చేశామని హైడ్రా అధికారులు చర్య తీసుకుంటారని రెవిన్యూ అధికారులు బదులుయిస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన లోకల్ బాడీస్ చిత్త శుద్ధి చూస్తుంటే యాక్షన్ లేకుండానే నిర్మాణాలకు సహకరించే విదంగా ఉందని స్థానికులు తెలుపుతున్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాబంధువు అంటూ అధికారులకు సవాల్**

ప్రభుత్వ భూమిని రక్షించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా లాంటి వ్యవస్థ తీస్కోవచ్చి ప్రజస్థులు, ప్రభుత్వ భూములు, చెరువులను కాపాడుతూ, అక్రమణ నిర్మాణాలపై కొరడా ఝుళిపిస్తూ కూల్చివేస్తుంటే దుండిగల్ గండిమైసమ్మ సర్వే నెంబర్ 120లో ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడ్తున్నవారు రేవంత్ రెడ్డి మాబంధువు అని చెప్పుకొని అక్రమానికి పాల్పడుతున్నారని గుసగుసలు వినపడ్తున్నాయి. తన జాగాలో నిర్మిస్తున్న ఆక్రమణలపై అధికారులు ఎవ్వరు చర్యలు తీసుకున్న, వారిని సస్పెండ్ట్ లేదా ట్రాన్స్ఫర్ చేపిస్తానని గతంలోనూ అలాంటివి చేపించానని తెలియజేస్తూ సవాల్ విసురుతున్నారు. స్టేటస్-కో నిబంధలను ఉల్లంగిస్తు, సమయం ముగిసిన ఆర్డర్ తో చేపడుతున్న నిర్మాణాలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే చేసేదే ప్రభుత్వ భూమి కబ్జా మల్లి ముఖ్యఖ్యమంత్రి పేరును బద్నామ్ చేస్తూ అభాసుపాలు అయ్యేవిదంగా వ్యవహరిస్తున్నా వారిపై ఆపార్టీ నాయకులు స్పందించి కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజావాణికి 21 ఫిర్యాదులు



**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రజావాణి హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, కలెక్టరేట్ ఏవో జయసుధ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 6 నా జస్టిస్ బి.ఆర్ గవాయ్ గారిపై బూటితోభౌతిక దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ పై చట్టపరమైన చర్య తీసుకోవాలి




## డాక్టర్ జేబీ రాజు

**హైదరాబాద్, అక్టోబరు 13:** అక్టోబర్ 6 నా జస్టిస్ బి.ఆర్ గవాయ్ గారిపై బూటితోభౌతిక దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ పై చట్టపరమైన చర్య తీసుకోవాలని ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన మరియు తెలంగాణ రాష్ట్ర బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఇతర దళిత సంఘాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు కార్యకర్తలు అనేకమంది ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా డాక్టర్ జేబీ రాజు మాట్లాడుతూ ఈ ఉద్య మాన్ని ఇక్కడతో ఆపకుండా అన్ని జిల్లాలలో ప్రజలను కదిలించా లని నాయకులు మేధావులు దళిత సంఘాల



నాయకులు ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన అధ్యక్షులు డాక్టర్ ఏ జేమ్స్ ఆలిండియా రాష్ట్ర దళిత సేన మైనార్టీ విభాగం అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జహంగీర్ హుస్సేన్ గారు ఆల్ ఇండియా రాష్ట్ర జంట నగరాల అధ్యక్షులు సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్ గారు మరియు జాఫర్ పటేల్ గారు మరియు కెవిపిఎస్ అధ్యక్షులు స్టైలా బాబు మరియు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సిహెచ్ ఆవులయ్య గారు రాష్ట్ర దళిత సేన అధ్యక్షులు డాక్టర్ ఘంటా మల్లేష్ గారు ప్రముఖ అంబేద్కర్ రిస్ట్ వెంకట రమణ మంత్రి చంద్రశేఖర్ గారు ఎం అంజన్న వి భాస్కర్ ఆర్ యం రాజుగారు ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన జనరల్ సెక్రెటరీ వై బాలరాజు గారు జై భీమ్ జై అంబేద్కర్ జై రాజ్యాంగం



# పోలీసులు సివిల్ పంచాయితీ చేస్తే చర్యలు తప్పవు: డీజీపీ శివధర్ రెడ్డి





**హైదరాబాద్, అక్టోబరు 13:** పోలీస్ స్టేషన్‌లలో సివిల్ వివాదాలకు తావు లేదని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. సివిల్ వివాదాల కోసం సివిల్ కోర్టులు ఉన్నాయని వివరించారు. పోలీస్ స్టేషన్ అడ్డాగా సివిల్ పంచాయితీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. (సోమవారం) తెలంగాణ రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డీజీపీ శివధర్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలని డీజీపీ ప్రస్తావించారు. యూనిఫాం, అవినీతి ఒకే దగ్గర ఉండవని తేల్చిచెప్పారు. ఒక్క పోలీస్ అధికారి అయినా లంచం తీసుకుంటే డిపార్ట్‌మెంట్ మొత్తానికి చెడ్డ పేరు వస్తుందని చెప్పుకొచ్చారు. డిపార్ట్‌మెంట్‌లో లంచం తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజల భద్రత పోలీసు ప్రధాన బాధ్యత అని ఉద్ఘాటించారు. పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ తన వ్యక్తిగత ప్రయారిటీ అని చెప్పుకొచ్చారు. ఫెయిర్ అండ్ ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీసింగ్ తన ఫిలాసఫీ అని నొక్కిచెప్పారు డీజీపీ శివధర్ రెడ్డి.కేసుల విషయంలో బేసిక్ పోలీసింగ్‌తో పాటు టెక్నాలజీని వాడా లని సూచించారు. పేద ప్రజలు ఆపదలో ఉంటే పోలీసులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆపదలో వాళ్లని పేదలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గోపినాథ్ బతికి ఉంటే ఎమ్మెల్యే అయ్యేవాడిని



**హైదరాబాద్:** తాను ఉన్నంత కాలం జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరనివ్వనని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రహమత్ నగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ తాతల కాలం నుంచే తమది కాంగ్రెస్ కుటుంబమని గుర్తు చేశారు. తనలాంటి వారికే కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ టికెట్‌ను అమ్మకానికి పెట్టిందని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చానని స్పష్టం చేశారు. తనకు కష్టకాంలో బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచిందని విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తనని రెండుసార్లు ఓడించారని గుర్తు చేశారు. అయినప్పటికీ.. ఆయనతో తనకు మంచి సంబంధాలున్నాయని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఎన్నికల కౌటింగ్ సమయంలో ఇద్దరం కలసి తినేవాళ్ళమని చెప్పారు. పీజేఆర్ కొడుకుని ఓడించానని.. గోపినాథ్ సరదాగా తనతో అనేవారన్నారు. గోపినాథ్ బతికి ఉండి ఉంటే.. డీలిమిటేషన్ తర్వాత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అయ్యేవాడిని చెప్పారు. గోపినాథ్ శత్రువులు.. తనకు కూడా శత్రువులే అని కీలక వ్యాఖ్యలు చేశారు. రామన్న రాజ్యం కావాలో..? రావణ రాజ్యం కావాలో.. జూబ్లీహిల్స్ ప్రజలు తేల్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి కన్నుమూత



**హైదరాబాద్, అక్టోబర్ 13:** తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర విషాదం నెలకొంది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి(84) కన్నుమూశారు. గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున ఉదయం 5.30 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. నగరంలోని మహా ప్రస్థానంలో మధ్యాహ్నం 3 గంటలకు ఆయన అంత్యక్రియలు జరగనున్నాయని కుటుంబసభ్యులు తెలిపారు. ఈయన కాంగ్రెస్ లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపీసీసీ ప్రతినిధి, గ్రీవెన్స్ సెల్ ఛైర్మన్‌తో పాటు పలు కీలక బాధ్యతలను లక్ష్మారెడ్డి నిర్వర్తించారు. 1999, 2014లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి ఓటమి పాలయ్యారుజర్నలిజం పట్ల మక్కువతో లక్ష్మారెడ్డి 1980లో స్థానిక వార్తా సంస్థ ను మొదలుపెట్టారు. జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడిగా కూడా ఆయన సేవలందించారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా పనిచేసిన కొండా వెంకట రంగారెడ్డి మనవడు లక్ష్మారెడ్డి కావడం గమనార్హం. ఆయన మరణ వార్త తెలిసిన తెలుగు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రాజకీయ నేతలు సంతాపం ప్రకటిస్తున్నారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మా రెడ్డి మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ వార్తా ఏజెన్సీ స్థాపకుడిగా, ఎమ్మెల్యేగా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రెసి డెంట్ గా ఆయన సేవలందించారని కొని యాడారు. లక్ష్మారెడ్డి సభ్యులకు సీఎం సానుభూతి తెలియజేశారు.

# ఏకంగా కలెక్టరేట్‌లోనే మహిళపై అత్యాచారయత్నం




**హన్మకొండ :** ఓ కామాంధుడు ఏకంగా కలెక్టరేట్‌లోనే రెచ్చిపోయాడు. మహిళా సిబ్బందిపై అత్యాచారానికి యత్నించాడు. హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది.ఇర్ఫాన్ సోహైల్ అనే వ్యక్తి హనుమకొండ ఎస్టాబ్లిష్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. కొన్నేళ్లుగా కలెక్టరేట్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బందిపై ఆయన వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే తోటి మహిళా సిబ్బందిపై ఇటీవల అత్యాచారానికి యత్నించాడు. అయితే అతని నుంచి తప్పించుకున్న బాధితురాలు వెంటనే సుబేదారి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. అయితే కలెక్టరేట్‌లోనే ఇంతటి అఘాయిత్యానికి ఒడిగట్టడం పలు అనుమానాలకు దారితీస్తోంది. సోహైల్‌కు ఉన్నత స్థాయి అధికారుల అండదండలు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.కాగా, బాధితురాలి ఫిర్యాదు మేరకు ఇర్ఫాన్ సోహైల్‌పై పోలీసులు లైంగిక వేధింపుల కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారు. అలాగే నిందితుడిని కలెక్టర్ సస్పెండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ ట్రాప్‌లో పడింది




**హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వంపై సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు విమర్శలు గుప్పించారు. విద్యుత్ చట్ట సవరణ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఈ నెల 9న చేసిందని తెలిపారు. దీనిపై నెల రోజుల పాటు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుందని పేర్కొన్నారు. గతం కంటే దుర్మార్గమైన అంశాలు ఇందులో ఉన్నాయని ఆరోపించారు. వినియోగదారుల, విద్యుత్ పంపిణీ సంస్థల ప్రమేయం లేకుండా కేంద్రం చట్టం చేయబోతుందని చెప్పారు. బొగ్గు గనులను కార్పోరేట్ పరం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేటు కార్పోరేట్ సంస్థలకు, విద్యుత్ ఉత్పత్తి సంస్థల లాభాల కోసం కేంద్రం ఇలా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన ఈ విధానం ద్వారా అదానీ కంపెనీలకు అధిక లాభం కలగనుందని బీవీ రాఘవులు ఆరోపించారు. విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. దీని ద్వారా రైతాంగానికి, ఉచిత గృహ విద్యుత్ పొందుతున్న వారందరికీ తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేయడం.. అదానీ కంపెనీలకు మేలు చేసేందుకు చేసిందే అని విమర్శించారు. జూలై 25న సీఎం రేవంత్ రెడ్డి ఒక ప్రకటన చేశారని గుర్తుచేశారు. మూడవ విద్యుత్ పంపిణీ సంస్థ ఏర్పాటు చేస్తామని అన్నారని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీజేపీ ట్రాప్‌లో పడిందని బీవీ రాఘవులు తెలిపారు. విద్యుత్ కూడా ఒక మౌలిక సదుపాయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని చెప్పారు. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కక్షసాధింపు చర్యలకు పాల్పడితే.. ఎందుకు మోదీ నిశ్శబ్దంగా ఉన్నారని ప్రశ్నించారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని రక్షించకపోతే ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు హెచ్చరించారు.

# జూబ్లీహిల్స్ బైపోల్ తొలిరోజు ఎంతమంది నామినేషన్లు వేశారంటే




**హైదరాబాద్, అక్టోబర్ 13:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు (సోమవారం) నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఉదయం నుంచి పలువురు నామినేషన్లను దాఖలు చేశారు. ఈ ఉపఎన్నికకు తొలిరోజు 10 నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో రెండు రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు కాగా.. 8 స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణా పునర్ నిర్మాణ సమితి తరుపున పూస శ్రీనివాస్ నామినేషన్ వేశారు. అలాగే నవతరం పార్టీ నుంచి అర్వపల్లి శ్రీనివాస రావు నామినేషన్ దాఖలు చేశారు. అంతేకాకుండా.. స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్ రెడ్డి, చలిక చంద్ర శేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్ రెడ్డి, ఇబ్రహీం ఖాన్‌తో పాటు మరో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా... తొలిరోజు నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యింది.ఆంక్షలు అమలు: ఎన్నికల అధికారికాగా.ఉదయం ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదలవగా..హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్లు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈనెల 21వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం 100 మీటర్ల వరకు ఆంక్షలు అమలులో ఉన్నాయని తెలిపారు. 100 మీటర్ల వరకు ఎలాంటి ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. 4 వేల మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉన్నారని చెప్పారు. నియోజవర్గ పరిధిలో 45 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని ఎన్నికల అధికారి కర్ణన్ వెల్లడించారు.మరోవైపు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దివంగత నేత మాగంటి గోపీనాథ్ భార్య సునీత పేరునే బీఆర్ఎస్ పార్టీ ఖరారు చేసిన విషయం తెలిసిందే.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎయిమ్స్ సేవలపై అవగాహన కల్పించాలి





**బీబీనగర్, అక్టోబర్ 13 :** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎయిమ్స్‌లో అందే సేవలపై అవగాహన కల్పించాలని, బీబీనగర్ ఎయిమ్స్?? వైద్య రంగంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్‌ను అయన సందర్శించారు. ఎయిమ్స్‌లో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో ముచ్చటించి భోదన, హాస్టల్ వసతి, ఇతర సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓపీ విభాగాన్ని పరిశీలించి రోగులతో మాట్లాడారు. అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎయిమ్స్ అభివృద్ధికి కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాలకు చెందిన ప్రజలకు ఎయిమ్స్‌కు రావడానికి తక్కువ సమయం పడుతుందని, రానున్న కాలంలో ఎయిమ్స్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.ఓపి ద్వారా ప్రస్తుతం సుమారు 2 వేల మంది రోగులు వైద్య సేవలు పొందుతున్నారని, భవన నిర్మాణాలు పూర్తయితే ప్రతి నిత్యం 10 వేల మంది రోగులు వైద్య సేవలు పొందే ఆస్కారం ఉందన్నారు. ఎయిమ్స్??కు ఆనుకుని జాతీయ రహదారి, రైల్వే స్టేషన్ ఉందని అక్కడి నుండి వచ్చే ప్రజలకు ఎయిమ్స్ వరకు ప్రయానించడానికి బస్సులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఇక్కడ నుండి ప్రయానించే బస్సులు కూడా సర్వీసు రోడ్డు ద్వారా ప్రయానించాలని ప్రయానికులకు బస్ స్టాప్ ఏర్పాటు చేయాలన్నారు. భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయని అవి పూర్తయితే అందుబాటులోకి రావడానికి సంవత్సర కాలం పడుతుందన్నారు. ఎయిమ్స్?లో చదివే వైద్య విద్యార్థులు దేశంలో మంచి సేవలు అందించి మంచిపేరు పొందాలన్నారు.అనంతరం ఎయిమ్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ అహెంతం శాంటా సింగ్‌తో కలిసి ఎయిమ్స్?? ఆవరణలో మొక్కను నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్స్??? అశోక్ నితిన్‌జాన్, డిప్యూటీ డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్ బిపిన్ వర్గీస్, మెడికల్ సూపరింటెండెంట్ లక్కిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ విశాక జైన్, సూపరింటెండెంట్ ఇంజినీర్ గోవర్ధన్, పీఆర్ఓ, ఓఎస్డీ డాక్టర్ మాడా ప్రశాంత్, నాయకులు బూర నర్సయ్యగౌడ్, ఉట్కూరి అశోక్‌గౌడ్, గూడూరు నరోత్తమ్‌రెడ్డి, భువనగిరి సదానందం గౌడ్, గోపాల్ రెడ్డి, కొలను లక్ష్మారెడ్డి, రామచందర్, కుమార్, కాసుల శ్రీకాంత్‌గౌడ్, వంశీగౌడ్, పాల్గొన్నారు.

# చదువుపై శ్రద్ధ ఉండేది కాదు



**శ్రీ సత్యసాయి:** హిందూపురం రూరల్ మండలం కిరికెర పంచాయితీ బసవన్నపల్లిలోని పాఠశాలలో రూ.64 లక్షల వ్యయంతో నిర్మించిన గదులను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ప్రారంభించారు. అనంతరం పథకం ద్వారా కోటి రూపాయల నిధులతో బసవన్నపల్లి నుంచి భరత్ నగర్ వరకు చేపట్టవలసిన రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ.. హిందూపురం ప్రాంతంలో పరిశ్రమలు, పాఠశాలలు స్థాపించింది దివంగత నేత, మాజీ సీఎం ఎన్టీ రామారావు అని గుర్తు చేశారు. తనకు చదువు పట్ల అంతగా శ్రద్ధ ఉండేది కాదని బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎలాగో అలాగా డిగ్రీ పూర్తి చేశానని చెప్పుకొచ్చారు. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత సినీ రంగాల్లోకి అడుగు పెట్టానని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదిగి తల్లిదండ్రులు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే బాలకృష్ణ సూచించారు.

# ఏపీ పోలీసుల యాక్షన్ దిగొచ్చిన పేర్నినాని



**మచిలీపట్నం, అక్టోబరు 13:** మచిలీపట్నం పోలీసులు యాక్షన్ చేపట్టడంతో మాజీ మంత్రి పేర్ని నాని దిగొచ్చాడు. ఈ క్రమంలో పేర్ని నానితో సహా మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కి క్యూ కట్టారు వైసీపీ నేతలు . ఇటీవల మచిలీపట్నం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వద్ద అనుమతులు లేకుండా ధర్నా చేశారు వైసీపీ నేతలు.ఈ క్రమంలో పోలీసుల అనుమతి లేకుండా ఆందోళన చేయడంతో 400 మంది వైసీపీ నేతలపై కేసు నమోదు చేశారు. సుమారు 100 మందికి 41ఏ నోటీసులు జారీ చేశారు పోలీసులు. నోటీసులకు సమాధానం ఇవ్వకుండా మొన్నటి వరకు పోలీసులతో దోబూచులాడారు వైసీపీ నేతలు. రెండు రోజుల క్రితం వైసీపీ నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్న అరెస్ట్‌తో వైసీపీ నేతలు అలర్ట్ అయ్యారు. పేర్ని నానితో సహా పోలీస్ స్టేషన్‌కి వచ్చి నోటీసులకు రిప్లై ఇచ్చారు వైసీపీ నేతలు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతల నుంచి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు ఎస్ఐ ప్రభాకరరావు.

# సాక్షికి ఏపీ పోలీసుల నోటీసులు




**అమరావతి, అక్టోబరు :** అసత్య ప్రచారం చేస్తున్న సాక్షి మీడియా కి నోటీసులు పంపించింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం. కల్తీ మద్యంతో మరణాలు అంటూ అసత్య వార్తలని వండి వార్చింది జగన్ మీడియా సంస్థ సాక్షి. ఈ మేరకు ఆధారాలు చూపాలంటూ సెక్షన్ 179 (1) ప్రకారం నోటీసులు జారీ చేశారు ఏపీ పోలీసులు .సాక్షి యాజమాన్యంతో పాటు సాక్షి పత్రిక చీఫ్ ఎడిటర్ ధనుంజయ రెడ్డి, సాక్షి నెల్లూరు జిల్లా బ్యూరో చీఫ్ చిలకా మస్తాన్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. నకిలీ మద్యానికి నలుగురు బలి అంటూ సాక్షి పత్రికలో 8.10.2025న ప్రచురించిన వార్తకు సంబంధించిన ఆధారాలు తమకు 12.10.2025న కలిగిరి పోలీస్ స్టేషన్‌కి వచ్చి సమర్పించాలని సాక్షి యాజమాన్యానికి నోటీసుల్లో స్పష్టం చేశారు పోలీసులు.ఆధారాలు చూపించకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సాక్షికి నోటీసులు జారీ చేశారు పోలీసులు. ఈ నేపథ్యంలో నోటీసులు తీసుకోవడానికి ముందుకు రాలేదు సాక్షి యాజమాన్యం. ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి నోటీసులు తీసుకోకుండా పరార్ అయ్యినట్లు తెలుస్తోంది. రాసిన తప్పుడు వార్తలకు సంబంధించి వివరణ ఇవ్వకపోతే ఎక్కడున్నా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ పోలీసులు హెచ్చరించారు.

# మద్యం కుంభకోణంలో కీలక మలుపు



**అమరావతి:** మద్యం కుంభకోణం కేసులో ఏసీబీ కోర్టు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితులైన పలువురికి ఈ నెల 16వ తేదీ వరకు రిమాండ్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు పొడిగించింది.న్యూయార్క్ వెళ్లాలన్నమిథున్ రెడి ఇదిలా ఉంటే, ఈ కేసులో నిందితుడిగా ఉన్న రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, ఈ నెల 20వ తేదీ నుంచి న్యూయార్క్ వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ అభ్యర్థనపై స్పందించిన కోర్టు, సిట్ అధికారులు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను కోర్టు రేపటికి వాయిదా వేసింది.వెన్నునొప్పితో చెవిరెడ్డిమరో నిందితుడు చెవిరెడ్డి భాస్కర రెడ్డి కోర్టులో తన ఆరోగ్య పరిస్థితిపై పలు విన్నపాలు చేశారు. తాను తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతున్నానని తెలిపారు. నిన్న, మొన్న ఆసుపత్రిలో చూపించుకున్నానని కోర్టుకు వివరించారు. వైద్యులు ఫిజియోథెరపీ చేయించాలని సూచించారని చెప్పారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన మంతెన ఆశ్రమంలో చికిత్స చేయించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. అయితే, తాను పోలీస్ కస్టడీలోనే చికిత్స చేయించుకుంటానని కోర్టుకు స్పష్టం చేశారు. నొప్పి భరించలేకపోతున్నానని కోర్టులో పేర్కొన్నారు. ఈ అభ్యర్థనపై కోర్టు స్పందిస్తూ తదుపరి విచారణలో పరిశీలిస్తామని తెలిపింది.

# ఏపీలో మంత్రి కొల్లు రవీంద్రపై మాజీ మంత్రి సెటైరికల్ కామెంట్స్

**అమరావతి :** రాష్ట్రంలో విచ్చలవిడిగా కల్తీ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని వైసీపీ నాయకులు, మాజీ మంత్రి పేర్నినాని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సోమవారం వైసీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లాలో జరిగిన నిరసనలో పేర్నినాని పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో నకిలీ మద్యం అమ్మకాలు జోరుగా పెరిగిపోయాయని దీంతో మద్యం తాగి సామాన్యులు చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో నాణ్యమైన మద్యం అమ్మకాలు చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అబద్దాలు చెబుతున్నాడని ఆరోపిస్తూ కొల్లు అని కాకుండా సొల్లు రవీంద్ర అని పేరు పెట్టుకోవాలని సెటైర్లు వేశారు. రాష్ట్రంలో మంచి నీటికైనా కరువు వచ్చిందేమో కాని మద్యానికి మాత్రం కరువు రాలేదని తెలిపారు. కల్తీ మందును అందిస్తున్న మంత్రిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.టీడీపీ కార్యకర్తలు తిరగబడి తన్నే రోజులు వస్తాయన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా నగరిలో మాజీ మంత్రి ఆర్కే రోజా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నారావారి పాలన నశించాలంటూ నినాదాలు

# రేషన్ బియ్యాన్ని స్పాట్‌లోనే పరీక్షించే మొబైల్ కిట్లు




**విశాఖపట్నం:** రేషన్ బియ్యం అక్రమ రవాణా అడ్డుకట్టకు పౌర సరఫరాల శాఖ సరికొత్త విధానం ప్రవేశ పెట్టినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. స్పాట్‌లోనే బియ్యాన్ని పరీక్షించేందుకు అందుబాటులోకి మొబైల్ కిట్లు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. 700 మొబైల్ కిట్లు అందుబాటులో ఉంచామని చెప్పారు. మొబైల్ కిట్ పరీక్షలో బియ్యం ఎరుపు రంగులోకి మారితే అవి రేషన్ బియ్యంగా నిర్ధారించవచ్చని స్పష్టం చేశారు. గతంలో పట్టుకున్న బియ్యాన్ని ల్యాబ్‌కు పంపించి పరీక్షలు చేయించాల్సి వచ్చేదని ఆయన గుర్తు చేశారు.ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన మొబైల్ కిట్స్ ద్వారా బియ్యాన్ని త్వరితగతిన పరిక్షించవచ్చని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం పౌర సరఫరాల శాఖను అవినీతిలోకి నెట్టేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పౌర సరఫరాల శాఖలో మార్పులు తీసుకువచ్చామని పేర్కొన్నారు. పేదల బియ్యం పక్కదారి పట్టకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని చెప్పారు. విశాఖలో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెక్ పోస్టులలో 33 మంది సిబ్బంది మూడు సిఫ్ట్‌లలో 24 గంటలు పనిచేస్తారని వివరించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత అక్రమంగా తరలిస్తున్న 5.65 లక్షల క్వింటాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి నాదెండ్ల చెప్పుకొచ్చారు. అక్రమార్కులపై 230 క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజలకు మంచి బియ్యం సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నూతన టెక్నాలజీలను అందిపుచ్చుకొని రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం వినియోగంలో రాష్ట్రంలో మార్పు ప్రారంభమైందని హర్షం వ్యక్తం చేశారు. కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సిట్ దర్యాప్తు కొనసాగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# ఏపీ పర్యాటక రంగానికి జాతీయ గుర్తింపు దిశగా అడుగులు




**అమరావతి, అక్టోబరు 13:** ఏపీ పర్యాటక రంగానికి జాతీయ గుర్తింపు దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అక్టోబర్ 14, 15 తేదీల్లో పర్యటించనున్నారు. దేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం ఉద్దేశించిన జాతీయ మిషన్‌పై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం తరపున ప్రతినిధిగా వెళ్లనున్నారు మంత్రి కందుల దుర్గేష్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులు హాజరుకానున్నారు.పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ 2025 - 2026 ప్రకటనల అమలుపై ఏపీ విజన్‌ను సమర్పించనున్నారు మంత్రి దుర్గేష్. జాతీయ మిషన్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్ తరపున ఉన్న ప్రతిపాదనలను వివరించనున్నారు. ఆయా రాష్ట్రాల్లో ఎంపిక చేసిన ప్రధాన పర్యాటక గమ్యస్థానాలను రాష్ట్రాల భాగస్వామ్యంతో 'ఛాలెంజ్ మోడ్'లో అభివృద్ధి చేయనుంది కేంద్రం ప్రభుత్వం. పర్యాటక సౌకర్యాలు, పరిశుభ్రత, మార్కెటింగ్ ప్రయత్నాలతో సహా సమర్థవంతమైన గమ్యస్థానాల నిర్వహణ కోసం పలు రాష్ట్రాలకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు అందించనుంది కేంద్రం ప్రభుత్వం.పర్యాటక ప్రాంతాల మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన భూమిని అందించనున్నాయి పలు రాష్ట్రాలు. జాతీయ మిషన్ లక్ష్యాలను సాధించేందుకు, ప్రైవేట్ పెట్టుబడులు, స్థానిక ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం తీసుకోనున్న చర్యలను వివరించనున్నారు మంత్రి దుర్గేష్. ఏపీ పర్యాటక శాఖలో అవలంభిస్తున్న విధానాలు, పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు అందిస్తున్న ప్రోత్సాహకాలను వెల్లడించనున్నారు మంత్రి కందుల దుర్గేష్.అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఏపీలో పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయడం, పర్యాటకులకు అద్భుత అనుభవాలను కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తున్న తీరును వెల్లడించనున్నారు. 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాల్లో ఏపీని ఒకటిగా నిలిపేందుకు తీసుకోనున్న చర్యలను వివరించనున్నారు మంత్రి కందుల దుర్గేష్.

# వైసీపీకి మరో కీలక నేత గుడ్ బై



**కర్నూలు, అక్టోబర్ 13:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. గోనెగొండ్ల మండలం వైసీపీ మండల ఉపాధ్యక్షులు రమణి కుమారి వైసీపీ పార్టీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో అధికార కూటమి పథకాలకు ఆకర్షతులై తన అనుచరులతో కలిసి మండల ఉపాధ్యక్షులు రమణ కుమారి టీడీపీ పార్టీలో చేరారు. రమణి కుమారితో పాటు 200 మంది కార్యకర్తలు వైసీపీకి గుడ్‌బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. రమణి కుమారితో పాటు మిగిలిన వారందరికీ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.సాధారణ ఎన్నికల్లో కేవలం 11 సీట్లతో ఘోర పరాజయం పాలైన వైసీపీకి.. ఆ తరువాత నేతల రాజీనామాలతో జగన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న పరిస్థితి. ఇప్పటికే పలువురు ముఖ్య నేతలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు వైసీపీని వీడి వేరే పార్టీల్లోకి వెళ్లిపోయారు. జగన్‌కు అత్యంత సన్నిహితులు కూడా పార్టీకి గుడ్ బై చెప్పేయడంతో పార్టీ భవిష్యత్ ఏంటనే ప్రశ్నలు మొదలవుతున్నాయి. జగన్‌కు అత్యంత దగ్గరి బంధువైన బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మోపిదేవి వెంకటరమణ, ఎంపీలు బీద మస్తాన్ రావు, ఆర్. కృష్ణయ్య వీర ంతా వైసీపీకి రాజీనామా చేసి వివిధ పార్టీల్లో చేరిపోయారు. అం తేకాకుండా వైఎస్ కుటుంబంతో అత్యంత నమ్మకస్తుడుగా ఉన్న విజయసాయి రెడ్డి కూడా వైసీపీకి రాజీనామా చేయడం ఆ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బే అని చెప్పుకోవాలి. అసంతృప్తి కారణంగానో లేక జగన్ వ్యవహారాల శైలి నచ్చకనో ఇలా ఏ కారణంతోనే అనేక మంది ముఖ్యనేతలు పార్టీకి రాజీనామా చేసి వెళ్లిపో తున్నారు. ఇప్పుడు తాజాగా ఎమ్మిగనూరు నియోజకవర్గ ంలోనూ వైసీపీ మండలి ఉపాధ్యక్షులతో పాటు 200 మంది కార్యకర్తలను పార్టీని వీడారు. ఇలా తరచూ అనేక మంది నేతలు పార్టీకి గుడ్‌బై చెప్పేస్తున్న నేపథ్యంలో జగన్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# ఆదాయ వనరుల సమీకరణపై ఏపీ ప్రభుత్వం కసరత్తు




**అమరావతి , అక్టోబరు 13:** ఆదాయ వనరుల సమీకరణపై ఏపీ ప్రభుత్వంకసరత్తు చేస్తోంది. ఆదాయ వనరుల సమీకరణ కోసం ప్రత్యామ్నాయ మార్గాలని గుర్తించేందుకు మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది. ఆరుగురు మంత్రులతో మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కేబినెట్ సబ్ కమిటీలో సభ్యుడిగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నారు.జీవోఎం సభ్యులుగా మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, జీవోఎం సభ్యులుగా మంత్రులు కందుల దుర్గేశ్, వంగలపూడి అనితలని కూటమి ప్రభుత్వం నియమించింది. ఈ క్రమంలో ఆదాయ వృద్ధికి ప్రత్యామ్నాయ చర్యల గుర్తింపు, అమలుపై చర్చించాలని ఆదేశాలు జారీ చేసింది. నెలవారీ ఆదాయాలను, లక్ష్యాలతో పోల్చి సమీక్షించాలని ఆజ్ఞాపించింది.ఆదాయ పనితీరును మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన సంస్కరణలపై సిఫార్సు చేయాలని దిశానిర్దేశం చేసింది. ఏపీ ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన మార్పులు, సాంకేతికత అమలుపై సిఫార్సులు చేయాలని మార్గనిర్దేశం చేసింది. ఆదాయ వనరుల పెంపు కోసం పరిపాలనా పరంగా బలోపేతం చేయడంపై చర్చించాలని సూచించింది. ఆదాయ వనరుల పెంపుకోసం చట్టాలు, నియమాలు, విధానాలకు సవరణల అవసరాన్ని సమీక్షించాలని ఆదేశాలు జారీ చేసింది ఏపీ ప్రభుత్వం.పలు ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం, బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలని ఆజ్ఞాపించింది. పలు ప్రభుత్వ విభాగాల్లో విధానపరమైన అడ్డంకులని పరిష్కరించాలని సూచించింది. స్వర్ణాంధ్ర - 2047 దార్శనికతకు అనుగుణంగా మధ్యస్థ, దీర్ఘకాలిక ఆదాయ వ్యూహాలపై దిశానిర్దేశం చేయాలని ఆదేశించింది. పనితీరుపై సమీక్ష, కొత్త చర్యలపై చర్చ, అడ్డంకుల పరిష్కారం కోసం ప్రతి నెలా సమా వేశం కావాలని ఆదేశించింది. మంత్రుల బృందం ఎప్పటికప్పుడూ ప్రభుత్వానికి సలహాలు, నివేదిక లు, సిఫార్సులు చేయాలని ఆజ్ఞాపించింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకో వాలని ఏపీ సీఎస్ కె. విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు.

# ఆంధ్రప్రదేశ్ దశ, దిశ మార్చనున్న నవంబర్ నెల



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగ అభివృద్ధిలో నవంబర్ నెల కీలకంగా మారనుంది. నవ్యాంధ్రకు పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. దీంతో దిగ్గజ సంస్థల చూపు ఏపీ వైపు మళ్లుతోంది. ఈ క్రమంలోనే ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థలు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. అందులో కొన్ని ప్రాజెక్టులు వేగంగా అడుగులు పడుతున్నాయి కూడా. అయితే నవంబర్ నెల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దశ, దిశను మార్చేలా కనిపిస్తోంది. రెండు కీలక ప్రాజెక్టులకు నవంబర్ నెలలో శ్రీకారం చుట్టనున్నారు. విశాఖపట్నంలో క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు అన్నింటికంటే ముందుగా ఆసక్తి చూపించింది టీసీఎస్.. ఆ తర్వాతనే ఒక్కొక్క కంపెనీ ఏపీవైపు, అందులోనూ విశాఖవైపు దృష్టి సారిస్తూ వచ్చాయి. ఈ క్రమంలోనే నవంబర్ నెలలో టీసీఎస్ తన కార్యకలాపాలు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి.తొలి అడుగు టీసీఎస్‌దే.. నవంబర్ నుంచి పనులు.విశాఖపట్నంలో టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో తొలుత ఒప్పందం చేసుకున్నది కూడా టీసీఎస్ కావటం విశేషం. ఇక టీసీఎస్ కోసం రుషికొండ సమీపంలోని ఐటీహిల్స్‌పై భవనాన్ని కూడా ఏపీ ప్రభుత్వం కేటాయించింది. హిల్-3లోని మిలీనియం టవర్స్ లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఈ భవనంలో ఉద్యోగులు పనిచేసేలా ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ ఏర్పాట్లు కూడా తుది దశకు చేరుకున్నాయి. నవంబర్ నెలలో విశాఖ వేదికగా టీసీఎస్ కార్యకలాపాలు మొదలుపెట్టనుంది. ఈ విషయాన్ని ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా తెలిపారు.టీసీఎస్ క్యాంపస్‌లో తొలిదశలో 2 షిఫ్టులలో 2000 మంది ఉద్యోగులు పనిచేస్తారు. ఆ తర్వాత ఉద్యోగుల సంఖ్యను క్రమంగా ఆరు వేలకు పెంచాలనే ఆలోచనలో ఉన్నారు. అందుకు తగ్గట్లుగా మిలీనయం టవర్స్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ఈ భవనం నుంచి తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తూనే.. టీసీఎస్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. రూ.1,370 కోట్లతో 12000 మందికి ఉపాధి కల్పించనుంది. టీసీఎస్ క్యాంపస్ కోసం ఏపీ ప్రభుత్వం ఐటీహిల్-3పై 22 ఎకరాలను కేటాయించింది. ఎకరా 99 పైసలకు చొప్పున కేటాయింపులు చేశారు.టీసీఎస్ బాటలో కాగ్నిజెంట్. మరోవైపు టీసీఎస్ బాటలోనే మరో ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ కూడా విశాఖలో పెట్టుబడులు పెట్టనుంది. రూ.1,582 కోట్లతో విశాఖలో కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతోంది. కాగ్నిజెంట్ క్యాంపస్ ద్వారా సుమారుగా 8000 మందికి ఉద్యోగాలు రానున్నాయి.. ఈ నేపథ్యంలో కాగ్నిజెంట్ సంస్థకు కూడా ఎకరా భూమి 99 పైసలకు కేటాయించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాపులుప్పాడ వద్ద 21.31 ఎకరాల భూమి కేటాయించింది. మరోవైపు కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈవో రవి కుమార్ వచ్చే నవంబర్‌లోనే విశాఖపట్నం పర్యటించనున్నారు. ఈ పర్యటనలోనే ఆయన విశాఖ కాగ్నిజెంట్ క్యాంపస్ ప్రారంభంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇవి కాకుండా గూగుల్ డేటా సెంటర్.. రూ.లక్ష కోట్లతో టీసీఎస్ డేటా సెంటర్ ఏర్పాటు కానున్నాయి.

# సిక్సర్‌తో సెంచరీ పూర్తి చేసిన ఓపెనర్

వెస్టిండీస్ ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ టీమిండియాపై అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. ఢిల్లీ టెస్ట్ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించి జట్టుకు భారీ ఊరటనిచ్చాడు. 173 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో తన సెంచరీని పూర్తి చేసిన క్యాంప్‌బెల్.. ఆ మైలురాయిని సిక్సర్ కొట్టి అందుకోవడం విశేషం. ఈ సెంచరీ వెస్టిండీస్‌కు చాలా కీలకం. ఎందుకంటే, తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ స్కోర్‌కే ఆలౌట్ అయిన విండీస్.. ఇన్నింగ్స్ ఓటమి ప్రమాదం నుంచి తప్పించుకోవడానికి ఈ సెంచరీ బాగా ఉపయోగపడింది. 50వ ఇన్నింగ్స్‌లో తొలి టెస్ట్ సెంచరీజాన్ క్యాంప్‌బెల్‌కు తన టెస్ట్ కెరీర్‌లో తొలి సెంచరీ కోసం చాలా కాలం వేచి ఉండాల్సి వచ్చింది. ఇందుకోసం అతను ఏకంగా 6 సంవత్సరాలు, 25 టెస్ట్ ఎదురుచూశాడు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో అతను మూడు సార్లు హాఫ్ సెంచరీలు సాధించినా, వాటిని సెంచరీగా మలచలేకపోయాడు. కానీ, భారత గడ్డపై రెండోసారి ఆడుతూ ఈ అరుదైన ఘనతను సాధించాడు. అంతకుముందు 2019లో లక్నోలో ఆఫ్ఘనిస్థాన్‌పై ఆడిన టెస్ట్‌లో అతని అత్యధిక స్కోరు 55 పరుగులు. ఢిల్లీ టెస్ట్ సెంచరీ కంటే ముందు అతని బెస్ట్ టెస్ట్ స్కోరు 68 పరుగులు మాత్రమే. జాన్ క్యాంప్‌బెల్ ఢిల్లీ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ మాత్రమే కాదు, తన సహచర బ్యాటర్ షే హోప్?తో కలిసి భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ ఇద్దరూ



మూడో వికెట్‌కు ఏకంగా 295 బంతుల్లో 177 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. ఈ కీలకమైన, భారీ భాగస్వామ్యం కారణంగానే ఇన్నింగ్స్ ఓటమి ప్రమాదం అంచున ఉన్న వెస్టిండీస్ జట్టు ఆ ప్రమాదం నుంచి సులభంగా బయటపడగలిగింది. వారి ప్రదర్శన వెస్టిండీస్‌ను పోటీలో నిలబెట్టింది. సెంచరీ తర్వాత అవుట్ అయిన క్యాంప్‌బెల్జాన్ క్యాంప్‌బెల్ 199 బంతుల్లో 115 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. రవీంద్ర జడేజా బౌలింగ్‌లో అతను ఔట్ కావడంతో, వెస్టిండీస్ మూడో వికెట్ కోల్పోయింది. టెస్ట్ క్రికెట్‌లో ఇది క్యాంప్‌బెల్‌కు మొదటి సెంచరీ అయినప్పటికీ, అతని అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో ఇది రెండో సెంచరీ. అంతకుముందు వన్డే ఫార్మాట్‌లో అతను స్కాట్లాండ్‌పై సెంచరీ నమోదు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 10 పరుగులకే వెనుదిరిగిన క్యాంప్‌బెల్.. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా ఆడి జట్టుకు కీలకమైన ఆధిక్యాన్ని అందించడంలో సహాయపడ్డాడు.

# పెరిగిన పసిడి ధరతో అమెరికా అప్పు ఉఫ్

ప్రపంచ మార్కెట్‌లో ఇటీవల బంగారం ధర అనూహ్యంగా పెరిగిపోయింది. ఇలా రికార్డు స్థాయిలో పెరగడం ఒక అద్దంకి ప్రణాళికా? లేదా అమెరికా రుణ సంక్షోభాన్ని అధిగమించడానికి ఒక రహస్య నాటకమా అన్న షాడో థియరీ ప్రచారంలో ఉంది. ప్రస్తుత మార్కెట్ ధరతో లెక్క కడితే అమెరికాలో బంగారం పుస్తక విలువ 11 బిలియన్ డాలర్ల నుంచి ఒక ట్రిలియన్ డాలర్‌కు పెరుగుతుంది. ఈ పెరుగుదలతో అమెరికా సులభంగా తన అప్పులు తీర్చేయవచ్చు. దీంతో ఆ దేశానికి ఇప్పుడు కొత్త అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా, ఆస్తుల అమ్మకాలు జరపకుండా ఆకస్మిక లాభం చేకూరుతుందని ఆర్థికవేత్తలు అంటున్నారు. లింక్‌డ్ ఇన్‌లో వచ్చిన ఒక పోస్ట్ ప్రకారం 1970 నుంచి చూస్తే బంగారం రాబడి 649 రెట్లు ఉంది. ఈ లోహం ఇటీవలి పెరుగుదలకు నిజమైన కారణమేమిటనే లోతైన చర్చకు దారి తీసింది. పెరుగుతున్న రుణాన్ని భర్తీ చేయడానికి అమెరికా తన బంగారు నిల్వలను తిరిగి అంచనా వేయడానికి సిద్ధమవుతుండవచ్చు అన్న సిద్ధాంతం ప్రచారంలో ఉంది. అమెరికా ఇప్పటికీ తన బంగారాన్ని ఫెడరల్ రిజర్వ్ పుస్తకాలలో 1970లో నిర్ణయించిన ఔన్స్‌కు కేవలం 42.22 డాలర్ల



ప్రకారం (ప్రస్తుతం 3,000 డాలర్లు) మాత్రమే నమోదు చేసిందని సీనియర్ సలహాదారు ఆసిన్ గుప్తా తెలిపారు. అయితే బంగారం 10 రెట్లు పెరిగిన ప్రకారం లెక్క వేసినా అమెరికా ట్రిలియన్ డాలర్ల రుణాన్ని తుడిచిపెట్టేస్తుందని ఆశిష్ యూ అనే మరో ఆర్థిక నిపుణుడు తెలిపాడు. అయితే ఇది డాలర్ పతనానికి దారి తీస్తుందని, ద్రవ్యోల్బణం ఆకాశాన్ని అంటుతుందని హెచ్చరించారు. ఈ వాదనను మరో ఆర్థిక వేత్త సేనుగుప్తా ఖండించారు. బంగారం బలపడితే డాలర్ కూడా బలంగా ఉంటుందని ఆయన అన్నారు

# అండర్-19 హీరో వైభవ్ సూర్యవంశీకి బంపర్ ఆఫర్

భారత అండర్-19 క్రికెట్ జట్టుకు ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా పర్యటనలలో విజయాన్ని అందించడంలో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు వైభవ్‌ను బీహార్ రంజీ జట్టులోకి సెలక్ట్ చేయడమే కాక, ఏకంగా వైస్ కెప్టెన్ బాధ్యతలను అప్పగించారు. మరోవైపు, తన అరంగేట్రం మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీ కొట్టి చరిత్ర సృష్టించిన సాకిబుల్ గనిని జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. అండర్-19 స్థాయిలో మంచి ప్రదర్శన కనబరిచిన వైభవ్ సూర్యవంశీకి బీహార్ రంజీ జట్టులో వైస్ కెప్టెన్సీ లభించడం పెద్ద బాధ్యత. అయితే, వైభవ్ ఫస్ట్ క్లాస్ క్రికెట్ గణాంకాలను పరిశీలిస్తే.. ఈ నిర్ణయం కొందరికి ఆశ్చర్యం కలిగించవచ్చు. ఎందుకంటే లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ అయిన వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు బీహార్ తరఫున కేవలం 5 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఆ 10 ఇన్నింగ్స్‌లలో 158 బంతులు ఎదుర్కొని కేవలం 100 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో 18 ఫోర్లు, 1 సిక్సర్ ఉన్నాయి. కేవలం 100 పరుగులు చేసినప్పటికీ, అతని అండర్-19 అనుభవం, కెప్టెన్సీ లక్షణాలను గుర్తించి, తొలిసారిగా వైస్ కెప్టెన్ బాధ్యతలను అప్పగించారు. వైభవ్ తన ఆరో ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ను ఉప-కెప్టెన్‌గా ఆడనున్నాడు. బీహార్ రంజీ జట్టుకు కెప్టెన్‌గా నియమితులైన సాకిబుల్ గని అరుదైన రికార్డును సొంతం చేసుకున్న ఆటగాడు.



సాకిబుల్ గని 2022లో బీహార్ తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. తన మొదటి మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీ (341 పరుగులు) చేసి చరిత్ర సృష్టించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్ చరిత్రలో డెబ్యూ మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీ సాధించిన మొట్టమొదటి ఆటగాడిగా సాకిబుల్ గని రికార్డు సృష్టించాడు. తన అద్భుతమైన ప్రదర్శన, నిలకడ కారణంగా ఇప్పుడు జట్టు కెప్టెన్సీ బాధ్యతలను స్వీకరించాడు. రంజీ ట్రోఫీ 2025లో బీహార్ తన ప్రయాణాన్ని అక్టోబర్ 15 నుంచి ప్రారంభించనుంది. బీహార్‌కు తొలి మ్యాచ్ అరుణాచల్ ప్రదేశ్‌తో జరగనుంది. ఈ మ్యాచ్ పాట్నాలోని మొయిన్-ఉల్-హక్ స్టేడియంలో జరుగుతుంది. ఆ తర్వాత అక్టోబర్ 25 నుంచి మణిపూర్ జట్టును ఎదుర్కొనేందుకు బీహార్ జట్టు నాడియాడ్?కు వెళ్లనుంది. ఈ రెండు మ్యాచ్‌లు ప్లేట్ గ్రూప్?లో భాగంగా జరగనున్నాయి.

# కొనుగోళ్ల జోష్ కొనసాగవచ్చు

మార్కెట్ ట్రెండ్‌ను గమనిస్తే.. ఈ వారం కూడా దేశీయ స్టాక్ మార్కెట్లకు మదుపరుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించే అవకాశాలే ఉన్నట్టు కనిపిస్తున్నది. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం సూచీలు ఆకర్షణీయ లాభాలనే అందుకున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,293.65 పాయింట్లు పుంజుకొని 82,500.82 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 391.10 పాయింట్లు ఎగబాకి 25,285.35 దగ్గర స్థిరపడింది. ఈ నేపథ్యంలో ఈ వారం కూడా మదుపరులలో కొనుగోళ్ల ఉత్సాహం కొనసాగవచ్చనే మెజారిటీ నిపుణులు చెప్తున్నారు. పైగా ఈ దీపావళితో మార్కెట్లకు కొత్త సంవత్సరం మొదలుకానున్నది. ఇప్పటికైతే ఈ ఏడాది సెన్సెక్స్ 4,400 పాయింట్లదాకా, నిఫ్టీ 1,400 పాయింట్లకుపైగా పెరిగాయి. ఈ క్రమంలో చివరి వారం పెట్టుబడులతోనే నూతన ఏడాదికి ఇన్వెస్టర్లు స్వాగతం పలుకుతారన్న అంచనాలైతే ఉన్నాయి. ఇవే నిజమైతే బుల్ రన్ ఉంటుంది. పండుగ సీజన్ షేర్లు ఆకర్షణీయంగా ఉండవచ్చు. ఇక ఎప్పట్లాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలు ముఖ్యమే. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ ప్రతీకార సుంకాలకు పదును పెడుతుండటంతో గ్లోబల్ మార్కెట్లలో అలజడులకు దారితీయవచ్చు. ఇదే జరిగితే మార్కెట్లు



నష్టాల్లో, బంగారం-వెండి ధరలు విజృంభించడం ఖాయమనే అభిప్రాయాలే ఉన్నాయి. ఇప్పటికే ఆల్‌టైమ్ హైల్లో ఈ మెటల్ ప్రైస్‌లు న్నది తెలిసిందే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 24,800 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,600 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 25,500-25,700 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు. గమనిక. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# ఫాలో ఆన్‌లో కరీబియన్ల అనూహ్య పోరాటం

న్యూఢిల్లీ: ఊదేస్తామనుకొన్న భారత్‌కు.. ఫాలో ఆన్ ఆడుతున్న వెస్టిండీస్ కౌంటర్ అటాక్‌తో ఎదురు నిలిచింది. జాన్ క్యాంప్‌బెల్ (87 బ్యాటింగ్), షాయ్ హోప్ (66 బ్యాటింగ్) అర్ధ శతకాలతో ఆదుకోవడంతో.. విండీస్ ఆటను నాలుగో రోజుకు తీసుకెళ్లింది. 97 పరుగుల వెనుకంజలో ఉన్న కరీబియన్లు టీమిండియా ఇన్నింగ్స్ విజయాన్ని అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నారు. 270 పరుగుల లోటుతో ఫాలో ఆన్‌లో పడిన విండీస్.. ఆదివారం ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 173/2 స్కోరు చేసింది. చేతిలో ఇంకా 8 వికెట్లు ఉండడంతో.. భారత్‌కు లక్ష్యాన్ని నిర్దేశించే దిశగా సాగుతోంది. ఓపెనర్ తేజ్‌నరైన్ చందర్‌పాల్ (10)ను సిరాజ్ పెవిలియన్ చేర్చగా.. అలిక్ అథనజె (7)ను సుందర్ బౌల్డ్ చేశాడు. అయితే, మరో ఓపెనర్ క్యాంప్‌బెల్, హోప్ మూడో వికెట్‌కు 138 పరుగుల అజేయ భాగస్వామ్యంతో ఎదురుదాడి చేశారు. ఈ క్రమ ంలో విండీస్ తరఫున ఈ ఏడాది అత్యధిక భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 140/4తో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన విండీస్ 248 పరుగులకు కుప్పకూలింది. షాయ్ హోప్ (36), అండర్సన్ ఫిలిప్స్ (24 నాటౌట్), కేరీ పియర్రీ (23) కొంతసేపు క్రీజులో నిలిచారు. కుల్దీప్ ఐదు, జడేజా మూడు వికెట్లు పడగొట్టారు. అయితే, టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగకుండా వెస్టిండీసను ఫాలో ఆన్ ఆడించింది. తొలి ఇన్నింగ్స్‌ను భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేసింది. భారత్ తొలి ఇన్నింగ్స్: 134.2 ఓవర్లలో 518/5 డిక్లేర్. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్: క్యాంప్‌బెల్ (సి) సుదర్శన్ (బి) జడేజా 10, చందర్‌పాల్ (సి) రాహుల్ (బి) జడేజా 34, అథనజె (సి) జడేజా (బి) కుల్దీప్ 41, హోప్ (బి) కుల్దీప్ 36, చేజ్ (సి అండ్ బి) జడేజా 0, టెవిన్ ఇమ్లాచ్ (ఎల్బీ) కుల్దీప్ 21, గ్రీవ్స్ (ఎల్బీ) కుల్దీప్ 17, కరీ పైర్రీ 23, వారికన్ (బి) సిరాజ్ 1, ఫిలిప్స్ (నాటౌట్) 24, జేడెన్ సీల్స్ (ఎల్బీ) కుల్దీప్ 13బీ ఎక్స్‌ట్రాలు: 28బీ మొత్తం: 81.5 ఓవర్లలో 248 ఆలౌట్‌బీ



వికెట్ల పతనం: 1-21, 2-87, 3-106, 4-107, 5-156, 6-163, 7-174, 8-175, 9-221, 10-248బీ బౌలింగ్: బుమ్రా 14-4-40-1, సిరాజ్ 9-2-16-1, జడేజా 19-5-46-3, కుల్దీప్ యాదవ్ 26.5-4-82-5, సుందర్ 13-2-41-0. వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్: క్యాంప్‌బెల్ (బ్యాటింగ్) 87, చందర్‌పాల్ (సి) గిల్ (బి) సిరాజ్ 10, అథనజె (బి) సుందర్ 7, హోప్ (బ్యాటింగ్) 66బీ ఎక్స్‌ట్రాలు: 3బీ మొత్తం: 49 ఓవర్లలో 173/2బీ వికెట్ల పతనం: 1-17, 2-35బీ బౌలింగ్: సిరాజ్ 6-2-10-1, జడేజా 14-3-52-0, సుందర్ 13-3-44-1, కుల్దీప్ 11-0-53-0, బుమ్రా 4-2-9-0, జైస్వాల్ 1-0-3-0. చేజ్-హోల్డర్ తర్వాత భారత్‌తో టెస్ట్‌లో ఒక పూర్తి సెషన్ బ్యాటింగ్ చేసిన జంటగా క్యాంప్‌బెల్-హోప్. 2016లో కింగ్‌స్టన్‌లో జరిగిన టెస్ట్‌లో ఐదో రోజు ఆఖరి సెషన్‌లో 19 ఓవర్లపాటు క్రీజులో నిలిచిన ఛేజ్-హోల్డర్ విండీసను డ్రాతో గట్టెక్కించారు. భారత పర్యటనలో గత మూడు ద్వైపాక్షిక సిరీసల్లో.. ఆడిన ఆరు టెస్ట్‌ల్లో ఒక మ్యాచ్‌ను వెస్టిండీస్ నాలుగో రోజుకు తీసుకెళ్లడం ఇదే తొలిసారి. లిప్‌బామ్‌ఫ్రెండ్లీ గొడవ..ఎటువంటి మ్యాచ్ ఒత్తిడీ లేకపోవడంతో ఫీల్డింగ్ చేస్తున్న భారత ఆటగాళ్లు ఎంతో సరదాగా కనిపించారు. జడేజా జోకులు పేలుస్తుంటే.. కుల్దీప్ వికెట్ పడగొట్టినప్పుడల్లా జైస్వాల్.. గిల్‌తో సంబరాలు చేసుకొన్నాడు. స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేస్తున్న రాహుల్.. జేబులోంచి లిప్‌బామ్ తీసుకొని రాసుకొన్నాడు. కొంచెం ఆవలగా నిలబడిన గిల్.. రాహుల్ వద్దకు వచ్చి ఏదో అనడంతో రాహుల్ కూడా సరదాగా తిరిగి కౌంటర్ ఇచ్చాడు. ఆ తర్వాత ఇద్దరూ నవ్వున్నారు. దృష్టిలో పడడంతో.. నెట్‌లో వైరల్ అయింది. జేడెన్ సీల్స్‌కుజరిమానా క్రమశిక్షణను ఉల్లంఘించిన విండీస్ పేసర్ సీల్స్ మ్యాచ్ ఫీజులో 25 శాతం కోతతోపాటు ఓ డిమెరిట్ పాయింట్‌ను అతడి ఖాతాలో చేర్చారు. భారత తొలి ఇన్నింగ్స్ 29వ ఓవర్‌లో తన బౌలింగ్‌లోనే బంతిని ఆపిన సీల్స్.. బ్యాటర్ జైస్వాల్ వైపు విసిరేశాడు. అయితే, బంతి జైస్వాల్ ప్యాడ్‌లకు బలంగా తాకింది. దీంతో ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్‌లో ఆర్టికల్ 2.9 కింద అతడిపై మ్యాచ్ రెఫరీ చర్యలు తీసుకొన్నాడు.

# ఆర్బీఐ సంచలన నిర్ణయం ఈ బ్యాంకులో కేవలం రూ.10 వేల కంటే ఎక్కువ విత్‌డ్రా చేసుకోలేరు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అన్ని బ్యాంకులపై నిఘా ఉంచుతుంది. ఎందుకంటే నిబంధనలు పాటించని బ్యాంకులపై ఆర్బీఐ భారీ జరిమానా విధిస్తుంటుంది. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో కూడా బ్యాంకులపై కొరడా ఝులిపించింది. ఇప్పుడు హిమాచల్ ప్రదేశ్‌లోని సోలన్‌లో ఉన్న ది భగత్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కఠినమైన నియంత్రణ ఆంక్షలు విధించింది. కేంద్ర బ్యాంకు ఆదేశాల ప్రకారం, బ్యాంకు ఇకపై కొత్త డిపాజిట్లను స్వీకరించదు లేదా కొత్త రుణాలను జారీ చేయదు. అదనంగా బ్యాంకు బాధ్యతలు తిరిగి చెల్లించకుండా నిలిపివేసింది. ఆర్‌బిఐ మార్గదర్శకాలు ఏమిటి? ముందస్తు అనుమతి లేకుండా బ్యాంకు కొత్త రుణాలు ఇవ్వరాదని, కొత్త డిపాజిట్లను అంగీకరించరాదని లేదా దాని ఆర్థిక బాధ్యతలను నెరవేర్చరాదని %=దీ×% పేర్కొంది. ఇటీవలి తనిఖీలో తీవ్రమైన ఆర్థిక అవకతవకలు వెల్లడైన తర్వాత ఈ చర్య తీసుకుంది. పిటిఐ నివేదిక ప్రకారం, బ్యాంకు ప్రస్తుత ద్రవ్యత స్థితిని దృష్టిలో ఉంచుకుని ఆర్‌బిఐ కస్టమర్లకు రూ.10,000 ఉపసం



హరణ పరిమితిని నిర్ణయించింది. అయితే, ఆర్‌బిఐ కస్టమర్ల ఖాతాల్లోని నిధులను వారి బకాయి ఉన్న రుణాలను తీర్చడానికి బ్యాంకును అనుమతించే సడలింపును అందించింది. బ్యాంకు డిపాజిటర్లు డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ పరిధిలోకి వస్తారని స్పష్టం చేసింది. ఈ ఏర్పాటు కింద ప్రతి డిపాజిటర్ గరిష్టంగా రూ.5 లక్షల బీమా మొత్తాన్ని పొందుతారు. ఇది వారి ఖాతా స్థితి, అర్హతల ఆధారంగా నిర్ణయించిందిఈ ఆంక్షలు బ్యాంకు లైసెన్స్ రద్దు చేయడం కాదని కేంద్ర బ్యాంకు స్పష్టం చేసింది. పరిమిత షరతులతో బ్యాంకు తన కార్యకలాపాలను కొనసాగించగలదు. ఆర్‌బిఐ తీసుకున్న ఈ చర్య లక్ష్యం బ్యాంకు ఆర్థిక స్థితిని స్థిరీకరించడం, డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటం.

# అప్పుడు రూ. 11 వేలు ఇప్పుడు రూ. 15 కోట్లు

స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే ఏ వ్యక్తి అయినా కూడా అసహనంతో ఉండకూడదు. ఓపిక, సహనం చాలా అవసరం. ఏప్రిల్ 1993లో షేర్లలో పెట్టుబడి పెట్టిన ఓ వ్యక్తి.. ఇప్పుడు కోటీశ్వరుడయ్యాడు. షేరుకు రూ.10 ఫేస్ వాల్యూతో 1993లో పబ్లిక్ లిస్టింగ్ అయింది (మద్రాస్ రబ్బరు ఫ్యాక్టరీ). గత 25 సంవత్సరాలలో పెట్టుబడిదారులకు 7,40,109 శాతానికి పైగా రాబడిని అందించింది. ఏప్రిల్ 27, 1993న, కంపెనీ షేరు రూ.11 వద్ద ముగిసింది. ఇక ఇప్పుడు గత ట్రేడింగ్ సెషన్‌లో ఈ కంపెనీ షేర్ రూ.1,55,510 వద్ద ముగిసింది. షేర్లు గత కొన్ని సంవత్సరాలుగా




పెట్టుబడిదారులకు భారీగా రాబడిని అందిస్తున్నాయి. లిస్టింగ్ సమయంలో ఓ వ్యక్తి చేతిలో 1000 షేర్లు.. అనగా అప్పటి రేటుతో రూ. 11 వేలు ఖర్చు పెట్టి తీసుకుంటే.. ఆ పెట్టుబడి ఇప్పుడు అక్షరాలా రూ. 15,50,00,000గా అవుతుంది. డేటా ప్రకారం, షేర్లు ఆల్ టైంలో 8 వేలకుపైగా శాతం రాబడిని.. గడిచిన ఐదు సంవత్సరాలలో 168.06 శాతం రాబడిని అందించాయి. అలాగే గత ఒక సంవత్సరంలో 17.89 శాతం రాబడిని ఇవ్వడమే కాదు.. ఆరు నెలల్లోనూ పెట్టుబడిదారులకు 26.53 శాతం రాబడి అందించాయి. దీని బట్టి చూస్తే స్టాక్ మార్కెట్ పెట్టుబడులు.. షార్ట్ టర్మ్‌కు కాకుండా లాంగ్ టర్మ్‌కు చూసుకుంటే మంచిదని బిజినెస్ అనలిస్టులు అంటున్నారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98

మంగళవారం,
అక్టోబర్ 14, 2025

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# రామ్ నీ డెడికేషన్‌కు ఆశ్చర్యపోతున్నా

టాలీవుడ్ యాక్టర్ రామ్ పోతినేని అభిమానులను ఎంటర్‌టైన్ చేసేందుకు 'ఆంధ్ర కింగ్ తాలూకా' అంటూ రాబోతున్నాడని తెలిసిందే. %=ూాా% 22గా మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేం మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రం నవంబర్ 28న గ్రాండ్‌గా విడుదల కానుంది.విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది రామ్ టీం. పాటలకు మంచి స్పందన వస్తుండగా.. మేకర్స్ టీజర్ విడుదల చేసిన విషయం తెలిసిఇందే. రామ్ అభిమానులతోపాటు మూవీ లవర్స్‌కు అదిరిపోయే ట్రీట్ ఇవ్వబోతున్నట్టు టీజర్ హింట్ ఇచ్చేస్తుంది. తన కోస్టార్ రామ్‌పై ప్రశంసలు కురిపించింది హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే. రామ్ హార్డ్‌వర్క్, డెడికేషన్ ను ప్రశంసిస్తూనే.. అభిమానులే అతడి బలం అని చెబుతోంది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేసింది.సాగర్‌లా నువ్వందించిన మ్యాజిక్ అనుభూతిని ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా పొందుతారా..? అని ఎదురుచూస్తున్నా.మీరు చేస్తున్న కృషి, మీ డెడికేషన్ చూసి ఆశ్చర్యమేస్తుంది. ఆంధ్రాకింగ్ తాలూకా నీ అభిమానులకు అతి పెద్ద విజయం.. అంటూ రాసుకొచ్చింది భాగ్యశ్రీ బోర్సే. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ మూవీలో రావు రమేష్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేశ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.రామ్ ఇందులో టాప్ హీరో ఆంధ్ర కింగ్ సూర్యకుమార్ అభిమానిగా కనిపించనున్నాడు. ఆంధ్ర కింగ్ తాలూకా గ్లింప్స్‌లో సినిమా రిలీజ్ రోజు తన అభిమాన హీరో స్టైల్‌ను అనుకరిస్తూ థియేటర్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రామ్ 'ఆంధ్రాకింగ్ ఫ్యాన్స్ తాలూకా..' అంటూ యాభై టిక్కెట్లు అడగగానే.. మేనేజర్ టిక్కెట్లు ఇస్తాడు. దాంతో రామ్ ఫ్యాన్స్‌తో కలిసి సంబరాలు చేసుకుంటాడు.రామ్ సూర్యకుమార్ అభిమాని పాత్రలో



నయా అవతార్‌లో కనిపించబోతున్నట్టు గ్లింప్స్ హింట్ ఇచ్చేసింది. ఈ చిత్రానికి వివేక్–మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమాతో వివేక్–మెర్విన్ టాలీవుడ్‌కు పరిచయమవుతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.



# వితేజ ఆసక్తికర వ్యాఖ్యలుఈగల్ నా ఫేవరెట్ సినిమా

మాస్ మహరాజా రవితేజ త్వరలో 'మాస్ జాతర' సినిమాతో రాబోతున్న సంగతి తెలిసిందే. అక్టోబర్ 31న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుండగా, ప్రమోషన్లలో బిజీగా ఉన్న రవితేజ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తనకు ప్రత్యేకంగా నచ్చిన సినిమాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈగల్ నా ఫేవరెట్ సినిమా. అందులో నేను చేసిన పాత్ర నా కెరీర్‌లో నాకు అత్యంత ఇష్టమైన పాత్ర. కానీ జనాలకు మాత్రం నచ్చలేదు. మంచి ఐడియా ఉన్నా, స్క్రీన్ ప్లే కొంచెం క్లిష్టంగా ఉండటంతో వాళ్లు కన్ఫ్యూజన్ అయ్యారు. అదే కథను సింపుల్‌గా చెప్పి అంటే బాగా వర్కౌట్ అయ్యేది అని అన్నారు రవితేజ.ఇక తనకి ఇష్టమైన మరో సినిమా 'నా ఆటోగ్రాఫ్ మెమరీస్' గురించి కూడా చెప్పాడు. ఆ సినిమా నాకు చాలా ఇష్టం. చాలా హృద్యంగా ఉంటుంది. కానీ అది కూడా ఆడలేదు. అలానే 'నేనింతే' కూడా అప్పట్లో ఆడలేదు. కానీ ఇప్పుడు ఈ రెండూ క్లాసిక్స్‌గా గుర్తింపు పొందాయి అని తెలిపారు. ఇలాంటి మంచి సినిమాలు మొదట్లో ప్రేక్షకుల్ని ఆకట్టుకోకపోయినా, కాలక్రమేణా గొప్ప సినిమాలుగా గుర్తింపు పొందడాన్ని రవితేజ గుర్తుచేశారు. ఈగల్ కూడా ఓ రోజు క్లాసిక్‌గా మారవచ్చు అని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రస్తుతం రవితేజ 'మాస్ జాతర' సినిమాతో మళ్లీ మాస్ ఆడియన్స్‌ను మెప్పించేందుకు రెడీ అవుతున్నాడు. ట్రైలర్‌కు వచ్చిన స్పందన చూస్తుంటే, ఈసారి మాస్ మహారాజా పక్కా బ్లాక్‌బస్టర్ కోసం సెట్ అయ్యాడు అనిపిస్తుంది.గత కొద్ది రోజులుగా రవితేజ వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులని పలకరిస్తూ వస్తున్నాడు. కాని ఎందుకో ఆయన చేసిన సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ దగ్గర నిరాశపరుస్తున్నాయి. ఇప్పుడు మాస్ జాతరపైన రవితేజ భారీ హోప్స్ పెట్టుకున్నాడు. ఈ సినిమా హిట్టైతే రవితేజ మళ్లీ ట్రాక్‌లో పడ్డట్టే అని చెప్పాలి. ఇక రవితేజ తన తదుపరి సినిమాగా కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ కూడా ప్రేక్షకులు మెచ్చే చిత్రంగా ఉంటుందని అంటున్నారు.

# నా బట్టలు నా ఇష్టం మీకెందుకు



సోషల్ మీడియా వల్ల ఎంత లాభం ఉంటుందో.. అంతే నష్టం కూడా ఉంటుంది.. ముఖ్యంగా హీరోయిన్స్ విషయంలో సోషల్ మీడియా పెద్ద పాత్ర పోషిస్తుంది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటారు. కొంతమంది సోషల్ మీడియా పుణ్యమా అని విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకొని.. సినిమాల్లో ఛాన్స్ లు కూడా సొంతం చేసుకున్నటున్నారు.. కేవలం సినిమా హీరోయిన్స్ మాత్రమే కాదు సీరియల్ బ్యూటీలు కూడా సోషల్ మీడియా పుణ్యమా అని విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంటున్నారు. అలాగే ట్రోల్స్ బారిన పడిన వారుకూడా చాలా మంది ఉన్నారు. తాజాగా ఓ సీరియల్ బ్యూటీని విపరీతంగా ట్రోల్ చేస్తున్నారు. ఆమె వేసుకున్న డ్రస్ కారణంగా ఆ ముద్దుగుమ్మను ఓ రేంజ్ లో విమర్శిస్తున్నారు. తెలుగులో ఆమెకు మంచి క్రేజ్ ఉంది. అలాగే బిగ్ బాస్ షోలోనూ పాల్గొంది ఆ అమ్మడు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.ఆమె మరెవరో కాదు టాలీవుడ్ సీరియల్ బ్యూటీ ప్రియాంక జైన్.. బిగ్‌బాస్ తెలుగు సీజన్– 7 తో అందరి దృష్టిని ఆకర్షించింది ప్రియాంక జైన్. విజేతగా నిలవకపోయినా తన ఆట, మాటతీరుతో బిగ్ బాస్ ఆడియెన్స్ మనసులు గెల్చుకుంది. బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చాక పలు టీవీ షోస్, ప్రోగ్రామ్స్ లోనూ సందడి చేస్తోంది ప్రియాంక జైన్. కాగా ఈ అందాల తార నటుడు శివ్ కుమార్ తో ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ అమ్మడు తన డ్రస్ కారణంగా ట్రోల్స్ బారినపడింది.ఏమైందో ఏమోగానీ సినిమాలకు గుడ్ బై చెప్పి ఇప్పుడు ఇలా ..సినిమా మొత్తం ఆ సీన్లే.. దెబ్బకు థియేటర్స్‌లో బ్యాన్.రీసెంట్ డేస్ లో ప్రియాంక తన డ్రసింగ్ కారణంగా ట్రోల్స్ బారిన పడింది. గ్లామరస్ డోస్ పెంచి అభిమానులను కవ్వించింది ప్రియాంక.. తాజాగా తన డ్రసింగ్ పై వస్తున్న ట్రోల్స్ పై స్పందించింది ప్రియాంక. "నేను కూడా ట్రోల్స్ వల్ల చాలా ఇబ్బంది పడ్డాను. నాపై వస్తున్న ట్రోల్స్ చూసి షాక్ అయ్యాను. ఎదో ప్రపంచం మొత్తం నా వల్లే ఆగిపోయినట్టు అందరూ నాపైన పిచ్చిపిచ్చి కామెంట్స్ చేస్తున్నారు. నేను నటించిన క్యారెక్టర్‌లో ఉన్నంతసేపు మాత్రమే ఆ లుక్‌లో ఉంటాను. ఆ పాత్ర అయిపోయాక మళ్లీ అలాగే ఉండడం సాధ్యం కాదు. నేను ఒక యాక్టర్‌ను.. నాకు కూడా ఫ్రీడం ఉంది. నాకు నచ్చిన డ్రెస్ వేసుకోవడంలో తప్పేముంది.? అని ప్రియాంక ప్రశ్నించింది. అలాగే ఆమె మాట్లాడుతూ.. కొన్ని కామెంట్లు చూసి నా మీద నాకే అసహ్యం వేసింది. ఎందుకిలా చేస్తున్నారో నాకు అర్థం కాలేదు.. నన్ను అర్థం చేసుకున్న ఏకైక వ్యక్తి శివ్. అలాంటివి పట్టించుకోవద్దు అంటూ నాకు దైర్యం చెప్పాడు అని తెలిపింది ప్రియాంక.

# హౌస్‌లోని ఆ కంటెస్టెంట్ నాకు నచ్చడు



పచ్చళ్ల పాప గా గుర్తింపు తెచ్చుకున్న అలేఖ్య చిట్టి పికెల్స్ ఫేమ్ రమ్య మోక్ష బిగ్‌బాస్ 9లోకి తొలి వైల్డ్ కార్డ్ కంటెస్టెంట్?గా అడుగు పెట్టింది. ఈ సందర్భంగా తన జర్నీ గురించి చెబుతూ ఎమోషనల్ అయ్యింది. రాజమండ్రిలో రోజ్ మిల్క్ ఎంత ఫేమస్సో తాను అంతే ఫేమస్ అని హోస్ట్ నాగార్జున ముందు హొయలు పోయింది. మొదట ఫిట్‌నెస్ వీడియోలతో సోషల్ మీడియాలో గుర్తింపు తెచ్చుకున్నానని, తర్వాత అక్కలతో కలిసి పికెల్స్ బిజినెస్ ప్రారంభించానని రమ్య చెప్పుకొచ్చింది. ఒక రోజు షూటింగ్ కోసం కొడైకెనాల్ వెళ్లాను.. ఉదయానికల్లా నాన్న చనిపోయారనే వార్త తెలిసింది. దీంతో త్వరగా ఇంటికొచ్చినా 2 నిమిషాలు మాత్రమే తండ్రిని చూసుకోగలిగానని రమ్య కన్నీళ్లు పెట్టుకుంది.'ఇప్పుడు బిగ్‌బాస్‌లోకి రావడం ఆనందంగా ఉంది.. హౌస్‌లో ఎంటర్ టైన్‌మెంట్ అనేది లేదని, నేను వెళ్లి అసలు ఎంటర్‌టైన్ అంటే చూపిస్తాను. ప్రస్తుతం బిగ్ బాస్ హౌసులో తనకు నచ్చిన కంటెస్టెంట్ ఒక్కరూ లేరు. కానీ నచ్చని కంటెస్టెంట్ మాత్రం భరణి' అని బాంబు పేల్చింది రమ్య మోక్ష. ఈ సందర్భంగా ఆమెకు లగ్జరీ ఫుడ్ అనే అవకాశం ఇస్తున్నట్లు హోస్ట్ నాగార్జున తెలిపారు.కాగా ఎప్పటికైనా మూగ జీవాల కోసం షెల్టర్ హోమ్ ఏర్పాటు చేసి, దాన్ని అమల గారితో ఓపెన్ చేయించాలనే కోరిక ఉందని రమ్య తెలిపింది.కూతురు ఫేస్ చూపించిన జబర్దస్త్ కమెడియన్ యాదమ్మ రాజు.. వీడియోఈ సందర్భంగా ప్రస్తుతం హౌస్‌లోని ఐదుగురికి రకరకాల పచ్చడి ఇవ్వాలని రమ్యకు టాస్క్ ఇచ్చారు. ఇక్కడ కూడా రమ్య తన అగ్రెసివ్ నెస్ ను చూపించింది. ఓవరాక్టింగ్ పచ్చడి (శ్రీజ) అని, సెల్ఫిష్ పచ్చడి (పవన్) అని, సేఫ్ గేమ్ పచ్చడి (భరణి), ఫేక్ పచ్చడి (దివ్య నికితా) అని, మ్యానిప్యులేటర్ పచ్చడి (రాము రాథోడ్) అని ఏకిపారేసింది. మొత్తానికి హౌస్ లోకి వచ్చీ రాగానే కంటెస్టెంట్లకు బాగానే చురకలు అంటించింది రమ్య మోక్ష. మరి ఆటలో ఏ మాత్రం ట్యాలెంట్ చూపిస్తుందో చూడాలి.

# వార్ 2 ఫెయిల్యూర్ తర్వాత కియారా అద్వానీకి ఎదురుదెబ్బలు

బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారారు. భారీ అంచనాలతో విడుదలైన వార్ 2 సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా విఫలమవడంతో, కియారాకు భవిష్యత్ ప్రాజెక్టుల విషయంలో అనేక అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నట్లు సమాచారం. హృతిక్ రోషన్ %–% ఎన్టీఆర్ మల్టీస్టారర్ గా తెరకెక్కిన వార్ 2 చిత్రం ఆగస్టు 14న గ్రాండ్‌గా విడుదలై మొదటి వీకెండ్ వరకూ చక్కటి కలెక్షన్లను రాబట్టింది. అయితే ఆ తర్వాత కలెక్షన్స్ డ్రాప్ కావడంతో భారీ నష్టాలు మిగిలాయి. ఇదే సమయంలో ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ చిత్రం డిజాస్టర్ కావడంతో అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. వార్ 2 విఫలమైన తర్వాతస్పై యూనివర్స్ ప్రాజెక్టులపై మళ్లీ వ్యూహాలు పునః సమీక్షించబడుతున్నాయని బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.కియారా అద్వానీతో వైఆర్ఎఫ్ మూడు సినిమాల డీల్ చేసినట్లు సమాచారం. స్పై యూనివర్స్ లో ప్రధాన మహిళా పాత్రల కోసం ఆమెను ఎంపిక చేసినప్పటికీ, తాజా ఫలితంతో ఆ కాంట్రాక్ట్ రద్దు చేసే అవకాశాలు కనిపిసు_న్నాయి. వార్ 2 చిత్రంలో కియారా తన గ్లామర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కెరీర్‌లో తొలిసారి బికినీ లుక్ లో కనిపించారు. కానీ కథా బలం లేకపోవడంతో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయడంలో సినిమా విఫలమైంది. ఫలితంగా కియారాపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇటీవల తల్లి అయిన కియారా, ప్రస్తుతం మేటర్నిటీ బ్రేక్ తీసుకున్నారు. ఈ కారణంగా కూడా ఆమె కొత్త సినిమాలకు కొంత విరామం ఇచ్చారు.ఇండస్ట్రీలో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, వైఆర్ఎఫ్ సంస్థ స్పై యూనివర్స్‌లో తదుపరి ప్రాజెక్టులకు కొత్త భామలని ఎంపిక చేయాలని చూస్తుందనే టాక్ వినిపిస్తుంది. వార్ 2 పరాజయం తర్వాత బాలీవుడ్ లో హై బడ్జెట్ యాక్షన్ సినిమాలపై మరోసారి సమీక్ష ప్రారంభమైందని తెలుస్తోంది. ప్రేక్షకులు కొత్త కథలు, లోతైన భావోద్వేగాలు కోరుకుంటున్నారు అని నిర్మాతలు విశ్లేషిస్తున్నారు. తారల గ్లామర్ మాత్రమే కాదు, కథకు బలం అవసరం అనే విషయాన్ని ఈ ఫలితం మళ్లీ రుజువు చేసింది. మరి వార్ 2 ఫెయిల్యూర్ కియారాకు ఎంత వరకూ ఇబ్బంది కలిగిస్తుందో వేచి చూడాల్సిందే. %=ఖీ% అధికారికంగా కాంట్రాక్ట్ గురించి ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ, బాలీవుడ్ బిజినెస్ వర్గాల్లో గుసగుసలు ఊపందుకున్నాయి.



# నీ అందాలను అలా దాచకే పిల్లా అదిపోయే లుక్‌లో జాన్వీ!



అందాల ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ బ్యూటీ తాజాగా పింక్ లెహెంగాలో తన అందాలతో గత్తర లేపుతుంది. తన అందాన్ని చున్నీ చాటున దాచి, కొంటె చూపుతో, ప్రతి ఒక్కరి మనసు దోచేస్తుంది. మరి మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.బాలీవుడ్ చిన్నది అతిలోక సుందరి గారాల పట్టీ జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తన అందంతో ఎంతో మంది మదిని దోచుకున్న ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన క్యూట్ అండ్ బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తుంటుంది.బాలీవుడ్ చిన్నది అతిలోక సుందరి గారాల పట్టీ జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తన అందంతో ఎంతో మంది మదిని దోచుకున్న ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన క్యూట్ అండ్ బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తుంటుంది.జాన్వీ కపూర్ ధడక్ సినిమాతో హీరోయిన్‌గా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతో ఈ ముద్దుగుమ్మ తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఈ మూవీతో ఈ అమ్మడుకు మంచి క్రేజ్ రావడంతో వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. తక్కువ సమయంలోనే క్రేజీ హీరోయిన్‌గా గుర్తింపు సంపాదించుకుంది.జాన్వీ కపూర్ ధడక్ సినిమాతో హీరోయిన్‌గా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతో ఈ ముద్దుగుమ్మ తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఈ మూవీతో ఈ అమ్మడుకు మంచి క్రేజ్ రావడంతో వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. తక్కువ సమయంలోనే క్రేజీ హీరోయిన్‌గా గుర్తింపు సంపాదించుకుంది.ఇక జాన్వీ కపూర్ జూనియర్ ఎన్టీఆర్ సరసన దేవర సినిమాలో నటించిన విషయం తెలిసిందే. ఈ మూవీతో ఈ బ్యూటీ తెలుగు చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీతో తెలుగులో మొదటి బ్లాక్ బస్టర్ తన ఖాతాలో వేసుకుంది. ఇక సినిమా తర్వాత జాన్వీకి లక్కు కలిసి వచ్చిందనే చెప్పాలి.ఇక జాన్వీ కపూర్ జూనియర్ ఎన్టీఆర్ సరసన దేవర సినిమాలో నటించిన విషయం తెలిసిందే. ఈ మూవీతో ఈ బ్యూటీ తెలుగు చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీతో తెలుగులో మొదటి బ్లాక్ బస్టర్ తన ఖాతాలో వేసుకుంది. ఇక సినిమా తర్వాత జాన్వీకి లక్కు కలిసి వచ్చిందనే చెప్పాలి.ఎందుకంటే, ఈ మూవీ తర్వాత వరసగా ఆఫర్స్ క్యూ కట్టడంతో, ప్రస్తుతం ఈ బ్యూటీ వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. టాలీవుడ్ టు బాలీవుడ్ వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ జోష్‌లో ఉంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ సరనస ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే.ఎందుకంటే, ఈ మూవీ తర్వాత వరసగా ఆఫర్స్ క్యూ కట్టడంతో, ప్రస్తుతం ఈ బ్యూటీ వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. టాలీవుడ్ టు బాలీవుడ్ వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ జోష్‌లో ఉంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ సరనస ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా లేత గులాబీ రంగు లెహెంగాలో తన అంద చందాలతో మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో పోస్ట్ చేయడంతో అవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా లేత గులాబీ రంగు లెహెంగాలో తన అంద చందాలతో మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో పోస్ట్ చేయడంతో అవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# బిగ్‌బాస్ ఫైర్‌స్ట్రామ్ ప్రోమో వచ్చేసింది



బిగ్ బాస్ ఆడియెన్స్ కు మరింత వినోదాన్ని అందించేందుకు ఆదివారం (అక్టోబర్ 12) కొత్త కంటెస్టెంట్లు హౌస్ లోకి రానున్నారు. మొత్తం ఆరుగురు కొత్త కంటెస్టెంట్స్ హౌస్ లోకి అడుగు పెట్టనున్నారు. మరికాసేపట్లో బిగ్ బాస్ 2.%శీ% గ్రాండ్ లాంచ్ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించి ఒక చిన్న ప్రోమోను రిలీజ్ చేశారు. 'వైల్డ్ కార్డ్స్ చాలా వైల్డ్‌గా ఉంటాయి' అంటూ రిలీజ్ చేసిన ఈ ఫైర్ స్ట్రామ్ ప్రోమో చాలా ఆసక్తికరంగా ఉంది. ఈ ప్రోమోలో నాగార్జునతో పాటు మరో ముగ్గురు హోస్టులు కనిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. కిచ్చా సుదీప్, మోహన్ లాల్ ఈ ప్రోమోలో కనిపించి ఆడియెన్స్ ను సర్ ప్రైజ్ చేశారు. ఆ తర్వాత ఫేసులు కనిపించకుండా వైల్డ్ కార్డ్ కంటెస్టెంట్ల ఎంట్రీ చూపించారు. అలాగే డ్యూడ్ సినిమా హీరోహీరోయిన్ ప్రదీప్ రంగనాథన్, మమిత బైజు బిగ్ బాస్ స్టేజీపై అతిథులుగా సందడి చేశారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567